# తిరుపతి - చిత్తూరు

తెలుగు జాతీయ దినపత్రిక

వార్త






## అనధికార వ్యక్తులు కొండ దిగాల్సిందే



తిరుమల, జూలై 6(ప్రభాతవార్తప్రతినిధి: ఆధ్యాత్మికనిలయం తిరుమలలో ఇప్పటికే ప్రశాంతవాతావరణం ఉన్నా కొందరు అసాంఘిక కలాపాలకు పాల్పడేందుకు చూస్తున్నారని, అలాంటి వారిని గుర్తించి చర్యలు తీసుకుంటామని తిరుమల అదనపు ఎస్పీ ఐ.రామకృష్ణ తీవ్రంగా హెచ్చరించారు. అనధికార వ్యక్తుల గుర్తింపులో భాగంగా పోలీసులు వరుస తనిఖీలు చేస్తున్నారు. ఆదివారం ఉదయం పాపవినాశనం సమీపంలో 148దుకాణాలు తనిఖీ చేయగా, 40మంది అనధికారికంగా లైసెన్స్ లేకుండా అంగళ్ళు పెట్టుకున్నవాళ్ళను గుర్తించారు. పాపవినాశనం ప్రాంతాల్లో తిరుమల పోలీసులు, విజిలెన్స్ సిబ్బంది, బాంబు డిస్పోజల్‌టీమ్, పోలీసుజాగిలాలతో తనిఖీలు చేశారు. తిరుపతి జిల్లా ఎస్పీ వి. హర్షవర్ధన్‌రాజు ఆదేశాలతో తిరుమల అడిషనల్ ఎస్పీ రామకృష్ణ, తిరుమల డిఎస్పీ కె.విజయశేఖర్, సిఐలు విజయకుమార్, రాముడు, విజిలెన్స్ సిబ్బంది దుకాణాదారులను, సిబ్బంది వారి ఆధార్‌కార్డులను తనిఖీ చేశారు.

## వరుససెలవులు..కొండ కిటకిట



తిరుమల, జూలై 6(ప్రభాతవార్తప్రతినిధి: వేసవిసెలవులు తరువాత వరుసగా రెండురోజులు సెలవులు రావడంతో వేంకటేశ్వరస్వామి దర్శనానికి భక్తులు పోటెత్తుతున్నారు. భారీగా భక్తులు తరలిరావడంతో వైకుంఠమ్ క్యూకాంప్లెక్స్‌లు, నారాయణగిరి షెడ్లు నిండిపోయాయి. ఆలయం వెలుపల క్యూలైన్లు మూడు కిలోమీటర్లు వరకు చేరాయి. సాధారణ సర్వదర్శనానికి 18గంటలు సమయం కేటాయిస్తుండగా, సర్వదర్శనం టైమ్‌స్లాట్ టోకెన్లు భక్తులకు 10గంటలు సమయం పడుతోంది. సాయంత్రం వరకు 48వేలమంది భక్తులకు మహాలఘు దర్శనం చేయించారు.

# భక్తి శ్రద్ధలతో అగ్నిగుండ ప్రవేశం

## -పోటెత్తిన భక్తజనం





శ్రీకాళహస్తి, జూలై 6 ప్రభాతవార్త

శ్రీకాళహస్తీశ్వరాలయం సారధ్యంలో నిర్వహించే ద్రౌపదీ సమేత ధర్మరాజుల స్వామి ఆలయ బ్రహ్మోత్సవాల్లో భాగంగా ఆదివారం సాయంత్రం నిర్వహించిన అగ్నిగుండ ప్రవేశకార్యక్రమాల్లో ప్రజలు భక్తి శ్రద్దలతోపాల్గొన్నారు. గోవింద నామ స్మరణతో, పసుపు పచ్చదనంతో కైలాసం పులకించింది. గెరిగె రాకముందే అమ్మవారిని అగ్నిగుండం వద్దకు తెచ్చి ప్రతిష్టించారు. పూజలు జరిపిన తరువాత గుండం చుట్టూ గుమ్మడికాయలు, పెరుగు, పెరుగన్నం, కర్పూరం వెలిగించారు. అగ్నిగుండంలో మొదట పూల బంతిని వేసి పూజారి పురుషోత్తం ప్రవేశంచేశారు. అనంతరం భక్తులు భక్తిశ్రద్ధలతో అగ్నిగుండంలో ప్రవేశించారు. ఆరువేల మంది భక్తులు ప్రవేశించారు.

### ఎటు చూసినా అలంకారాలే:

శ్రీకాళహస్తి పట్టణంలో ఆదివారం మధ్యాహ్నం నుంచి ఎటు చూసినా పసుపుపచ్చబట్టలు, తలకు పూలపాగా, చేతిలో వేపమండ, చక్కగా గంధం అలంకారంతో అగ్నిగుండ ప్రవేశం చేసే భక్తులు కనిపించారు. ఏ ఏడాదికా ఏడాది అగ్నిగుండం ప్రవేశం చేసే భక్తుల సంఖ్య గణనీయంగాపెరిగింది. ధర్మరాజుల స్వామి ఆలయాభివృద్ధికి ఎప్పుడికప్పుడు పాలకులు, అధికారులు చర్యలు తీసుకుంటున్నారు. గతంలో అగ్నిగుండం ప్రక్కన బురదమయంగా మారేంది. ఈ సమస్యను పరిష్కరించుటకు చుట్టూ ఫ్లోరింగ్‌చేశారు.

### శాస్త్రోక్తంగా ఏడు స్నానాలు:-

అగ్నిగుండ ప్రవేశానికి ముందుగెరిగె వస్తుంది. పోతురాజు పట్టణంలో ఊరేగిన తరువాత ఉదయం నుంచి ఏడుచోట్ల స్నానమాచరించడం ఆనవాయితీ. ఉదయం ఆలయపూజారులు, వేదపండితులు, పాలకులు రాగా ఈశాన్య మూల ఏర్పాటు చేసిన హోమం నుంచి నిప్పు కణితలను తీసుకొచ్చి అగ్నిగుండాన్ని రగిలించారు. సాయంత్రం వరకు వరకు నిప్పులను రగిలించారు. అక్కడ అగ్నిగుండం రగులుతుంటే గెరిగె, పోతురాజులు ఏడు సార్లు స్నానాలు ఆచరించారు. తరువాత రాహుకాలం దాటిన తరువాత ఆరు గంటలకు పట్టణంలో ప్రదక్షిణలు చేసుకొని రాగా అగ్నిగుండ ప్రవేశం నిర్వహించారు. అగ్నిగుండంలో మొదట పూజారి దిగగా, తరువాత గెరిగె, పోతురాజుల విగ్రహాలను దింపారు. రాహుకాలం దాటిన తరువాత ద్రౌవదీ అమ్మవారిని చక్కగా ముస్తాబుచేసి అగ్నిగుండం ఎదురుగా తూర్పు అభిముఖంగా ప్రతిష్టించారు. అగ్నిగుండానికి పూజారి పురుషోత్తం,తులసి శాస్త్రోక్తంగా పూజలు జరిపి బలిఇచ్చిన తరువాత నిప్పు కణిలకలనుతెచ్చి అమ్మవారిఒడిలో పూలలో కట్టారు. తరువాత గోవింద నామస్మరణతో అగి ్నగుండ ప్రవేశం జరిపారు.

### మహిళలకు ప్రవేశం:

గతంలో ధర్మరాజుల తిరునాళ్ల సందర్భంగా అగ్నిగుండ ప్రవేశం రోజు మహిళలకు అగ్ని స్నానమాచరింపజేశారు. కొందరు మొక్కులు తీర్చుకోటానికి మరికొందరు సంతానం కోసం అగ్ని స్నానమాచరించే వారని వృద్ధులు చెబుతున్నారు. అయితే మారుతున్న కాలానికి అనుగుణంగా మహిళలు అన్ని రంగాల్లో రాణిస్తున్నారు. కాబట్టి అగ్నిగుండ ప్రవేశానికి ఎందుకు అనర్హులని భావించి వారికి కూడా ప్రవేశం కల్పించారు. దాంతో ఆదివారం మహిళలు విశేషసంఖ్యలో పాల్గొన్నారు. పూజా కార్యక్రమాల్లో శాసనసభ్యుడు బొజ్జల సుధీర్‌రెడ్డి బిజెపి రాష్ట్ర కార్యదర్శి కోలా ఆనంద్‌కుమార్,పట్టణ తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు జి.విజయకుమార్‌నాయుడు, చెంచయ్యనాయుడు,వాకచర్ల గుర్రప్పశెట్టి,కాసరం రమేష్,అమర్‌నాథ్‌తదితరులు పాల్గొన్నారు. అతిధులకు ఆలయ ఇఓ డి.బాపిరెడ్డి స్వాగతం పలికారు.ఆలయం నుంచి అగ్నిగుండం వరకు అమ్మవారి పల్లకిని సుధీర్‌రెడ్డి మోసి తన భక్తి ప్రవర్తులను చాటుకున్నారు.ఏర్పాట్లను ఆలయ ఇఓ తో పాటు డెప్యూటి ఇఓ ఎన్ ఆర్ కృష్ణారెడ్డి,ఎఇఓ హేమామాలిని,లక్ష్మయ్య, రవి,ఇఇ మురళీధర్‌రెడ్డి డిఇఇ శ్రీనివాసులురెడ్డి తదితరులు పర్యవేక్షించారు. తరువాత అమ్మవారిని గ్రామోత్సవం జరిపారు.

# బీసీ భవన నిర్మాణాలకు శ్రీకారం

## బీసీ ఆత్మగౌరవ భరోసాసభలో రాష్ట్ర మంత్రులు



తిరుపతి కలెక్టరేట్, జూలై 6 ప్రభాతవార్త ః టీడీపీ అంటేనే బీసీల పార్టీ అని, గత ప్రభుత్వ హయాంలో బీసీలు పడరాని కష్టాలు పడ్డారని, బీసీలను ఆర్థికంగా, సామాజికంగా, రాజకీయంగా ఎదుగుదలకు నిరంతరం కృషి జరుగుతుందని రాష్ట్ర మంత్రులు తెలిపారు. జిల్లా వ్యాప్తంగా బీసీ భవన నిర్మాణాలకు శ్రీకారం జరుగుతుందన్నారు. తిరుపతి ఇందిరా మైదానంలో ఆదివారం ఏపీ బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు నాగరాజు గౌడ్ ఆధ్వర్యంలో బీసీ ఆత్మగౌరవ సభ విజయవంతం జరిగింది. ఈ కార్యక్రమానికి రాష్ట్ర మంత్రులు అనగాని సత్య ప్రసాద్, సత్యకుమార్ యాదవ్, సబిత, బీసీ జాతీయ, రాష్ట్ర నేతలు, అన్ని కుల సంఘాల నేతలు పెద్ద సంఖ్యలో హాజరైయ్యారు. మొదటగా ర్యాలీగా జ్యోతిరావు పూలే విగ్రహం నుంచి ఇందిరా మైదానం వరకు జరిగింది. అనంతరం సభను ఉద్దేశించి బీసీ జాతీయ నేతలు ఆల్మెన్ రాజు, రాష్ట్ర అధ్యక్షులు శంకరరావు, జిల్లా అధ్యక్షులు కల్లూరి నాగరాజు గౌడ్, అధికార ప్రతినిధి ఆవుల పాటి బుజ్జిబాబు, కళాకారుల బృంద ప్రతినిధి యాదగిరి, క్రాంతి వారి అభిప్రాయాలను వెల్లడించారు. రాష్ట్రం లో బీసీలు పడుతున్న కష్టనష్టాలను మంత్రుల దృష్టికి తీసుకెళ్ళారు. మంత్రులు,ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు మాట్లాడుతూ కూటమి పాలనలో రాష్ట్రం ప్రధానం గా పీఎం మోదీ, సీఎం నారా చంద్రబాబు నాయుడు, డెప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ నాయకత్వంలో రాష్ట్రాభివృద్ధి వేగంగా జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ నేతలు జగదీష్, సోము, నారాయణ, సభ్యులు, దాదాపు ఐదు వేల మంది బీసీలు, కళాకారులు, పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. అంతకు ముందు కళాకారులు, నాయిబ్రాహ్మణుల బృందాలు వారి పాటల ఆలాపనతో సభకు వచ్చిన ప్రజలను మంత్ర ముగ్ధులను చేసింది.

## ఉదయం నుండి నిరంతరాయంగా

# అన్నప్రసాదంలో 'వడ' వడ్డింపు

## -నూతనంగా రాత్రి భోజనంలో అమలు





తిరుమల, జూలై 6(ప్రభాతవార్తప్రతినిధి: తరిగొండవెంగమాంబ అన్నప్రసాదం భవనంలో సాయంత్రం అన్నప్రసాదంతోబాటు మసాలవడ వడ్డించే కార్యక్రమం మొదలైంది. ఇదివరకు గత నాలుగునెలలుగా మధ్యాహ్నం భోజనంలోమాత్రమే భక్తులకు వడలు వడ్డిస్తున్నారు. రోజుకు 35వేల వడలు తయారుచేసేవారు. ఆదివారం సాయంత్రం నుండి రాత్రి పూట భోజనంలో కూడా వడలు వడ్డించడం మొదలవడంతో రోజుకు 70వేల వరకు మసాల వడలు తయారుచేస్తారు. ఇదివరకే మార్చి 6వతేదీ మొదలైన ఈ వడ వడ్డించడం సాయంత్రం 4గంటలవరకే పరిమితం ఉంది. ఇప్పుడు లాంఛనంగా రెండవ దశలో నిరంతరాయంగా ఉదయం 11గంటల నుండి రాత్రి 10గంటల వరకు వెంగమాంబ భవనంలో భక్తులకు మసాలవడ అందిస్తారు. ఆదివారం సాయంత్రం 6.30గంటలకు తరిగొండ వెంగమాంబ అన్నప్రసాదభవనంలో టిటిడి ఛైర్మన్ బిఆర్‌నాయుడు,బోర్డు సభ్యుడు శాంతారామ్, డిప్యూటీ ఇఒ రాజేంద్ర, క్యాటరింగ్ అదికారి శాస్త్రి సిబ్బందితో కలసి మసాలవడ వడ్డించడం ప్రారంభించారు. భక్తులకు ఆకలి తెలియకుండా రుచికరంగా, శుచిగా వడ్డిస్తున్న అన్నప్రసాదంలో ఇప్పుడు సాయంత్రం వచ్చే భక్తులకు భక్తులకు వడ్డించే వడ తయారీలో శెనగపప్పు, పచ్చిమిర్చి, అల్లం,కరింపాకు, కొత్తిమీర,పుదీన,సోంపు కలిపి తయారుచేసిన మసాలవడ చేరింది. భక్తులను పలకరించి వడ రుచిని ఛైర్మన్ నాయుడు అడిగి తెలుసుకున్నారు.

## భీమేశ్వరస్వాయి ఆలయంలో చోరీ యత్నం



కోట, జులై 6 ప్రభాతవార్త

కోట మండలం గూడలి కొండపై వెలసి ఉన్న భీమేశ్వరస్వామి ఆలయంలో శనివారం రాత్రి చోరీయత్నం జరిగింది. ఆదివారం ఉదయం కొండపై ఉన్న ఆలయం వద్దకు వాచ్‌మెన్ చెంచు ఓబులు వెళ్లారు. గుడి తలుపుల తాళాలు తీసేసి ఉండటంతో ఇఒకి సమాచారం అందించారు. ఈఓ పోలీసులకు సమాచారం అందజేశారు. ఆ మేరకు వాకాడు సిఐ హుస్సేన్‌బాషా, కోట ఎస్ఐ పవన్‌కుమార్ సంఘటన స్థలానికి చేరుకుని పరిశీలించారు. తిరుపతి నుంచి క్లూస్ టీమ్‌ను పిలిపించి వేలిముద్రలు సేకరించారు. ఎవరో కొందరు బర్త్‌డే చేసుకుని ఆలయం తలుపులు పగులగొట్టారని పోలీసులు అనుమానిస్తున్నారు. అక్కడ ఉన్న సీసీ కెమెరాలను కూడా దుండగులు పగులగొట్టారు. పోలీసులు విచారిస్తున్నారు.

## పంటలపై కొనసాగుతున్న ఒంటరి ఏనుగు దాడులు

రామకుప్పం, జులై 6 ప్రభాతవార్త



మండలంలోని ననియాల ప్రాంతంలో పంట పొలాలపై ఒంటరి ఏనుగు దాడులు కొనసాగుతున్నాయి. శనివారం రాత్రి చంద్రవెూవన్ అనేరైతుకు సంబంధించి టమోటా తోట, మామిడి తోటతో పాటు వ్యవసాయ పరికరాలు, పశుగ్రాసంను ధ్వంసం చేసింది.దీంతో బాధిత రైతులు వాపోతున్నాడు. టమోటా పం టకు కొంత ధరలు వచ్చే సమయంలో ఏనుగు దాడిలో నష్టపోవడం జరిగిందన్నారు. అటవీ అధికారులు స్పందించి ఒంటరి ఏనుగు దాడులు నిరోధించాలని అటవీ ప్రాంత రైతులు కోరుతున్నారు.

## నారా లోకేష్‌కు విమానాశ్రయంలో ఘన స్వాగతం.



రేణిగుంట జూలై 6 ప్రభాతవార్త

రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్ కు రేణిగుంట విమానాశ్రయంలో ఆదివారం రాత్రి ఘన స్వాగతం లభించింది. నెల్లూరు పర్యటనకు వెళుతూ రేణిగుంట విమానాశ్రయం చేరుకున్న ఆయనకు విమానాశ్రయంలో మంత్రులు సత్య గాని ప్రసాద్, సవిత, జిల్లా కలెక్టర్ డాక్టర్ వెంకటేశ్వర్, ఎమ్మెల్యేలు బొజ్జల సుధీర్ రెడ్డి, పులివర్తి నాని, కోనేటి ఆదిమూలం, తుడా చైర్మన్ డాలర్స్ దివాకర్ రెడ్డి, బిజెపి రాష్ట్ర కార్యదర్శి కోలా ఆనంద్ కుమార్, రేణిగుంట మండల టిడిపి అధ్యక్షుడు ముని చంద్రారెడ్డి, రేణిగుంట పట్టణ టిడిపి అధ్యక్షుడు మహబూబ్ బాషా, టిడిపి అన్నసంపల్లె సీనియర్ నేత కాపీ రెడ్డి నాదముని రెడ్డి తదితరులు ఘనంగా స్వాగతం పలికారు.

# బ్రహ్మోత్సవాల విజయవంతంకు ఉభయదారులు సహకరించాలి

## -ప్రశాంతంగా ఉభయదారుల సమావేశం



కాణిపాకం, జూలై 6 ప్రభాతవార్త:

కాణిపాకం శ్రీవరసిద్ధి వినాయక స్వామి వార్షిక బ్రహ్మో త్సవాల విజయవంతంకు ఉభయదారులు సహకరించాలని ఆలయ ఈఓ కె.పెంచలకిషోర్ అన్నారు. ఆగస్టు 27 నుండి దేవస్థానంలో జరుగనున్న స్వామివారి వార్షిక బ్రహ్మోత్సవాల ఏర్పాట్లపై ఆదివారం స్థానిక మణికంఠేశ్వ రాలయంలో ఆలయ ఉభయదారుల సమావేశం నిర్వహించారు.వారు మాట్లాడుతూ ఆగస్టు 27న వినాయకచవితితో ప్రారంభమయ్యే స్వామివారి వార్షిక బ్రహ్మోత్సవాలు సెప్టెంబర్ 16న జరిగే తెప్పోత్సవంతో ముగుస్తుందన్నారు. ఈమేరకు ఆగస్టు 27న వినాయకచవితితో ప్రారంభమయ్యే నవరాత్రి ఉత్సవాలు సెప్టెంబర్ 5న జరిగే ధ్వజావరోహణంతో ముగుస్తుందన్నారు. అలాగే 6న అధికార నంది వాహనంతో ప్రారంభమయ్యే ప్రత్యేక ఉత్సవాలు 16 జరిగే తెప్పోత్సవంతో ముగుస్తుందన్నారు. బ్రహ్మోత్సవాలను విజయవంతం చేసేందుకు ప్రతిఒక్కరూ సహకరించాలని అన్నారు. సంప్రదాయరీతిలో దిగ్విజయంగా నిర్వహించేందుకు ఉభయదారులు సహకరించాలని ఈఓ తెలిపారు. అలాగే ఆలయంలో స్వామివారి దర్శనాల్లో ఆలయ ఉభయదారులకు ప్రాధాన్యత నివ్వాలని ఆలయ అభివృద్ధి కోసం భూములిచ్చిన రైతులకు దేవస్థానంలో తగు న్యాయం చేయాలని వారు కోరారు. సమావేశంలో ఆలయ ఉభయదారుల కమిటీ ఛైర్మన్ ఈశ్వర్‌బాబు, ఆలయ ప్రధాన అర్చకులు సోమశేఖర్ గురుకుల్, స్థానాచార్యులు పణిస్వామి, స్థానిక సర్పంచ్ కెఎస్.శాంతిసాగర్‌రెడ్డి, ఎంపీటీసీ సుధీర్, ఆలయ ఈఈ వెంకట నారాయణ, ఏఈవోలు రవీంద్ర బాబు, విద్యాసాగర్‌రెడ్డి, ధనపాల్ ఎస్వీ.కృష్ణారెడ్డి,ధనంజయ, ప్రసాద్, సూపరెండెంట్‌లు కోదండపాణి, వాసు, ఆలయ మాజీ ఛైర్మన్‌లు మణినాయుడు, మోహన్‌రెడ్డి, జగన్నాథరెడ్డి, మోహన్‌నాయుడు, మాజీ ఎంపీపీ రవిప్రసాద్, మాజీ సర్పంచ్‌లు మధుసూధన్‌రావు, గోపీనాధన్‌లతో పాటు ఆలయ ఉభయదారులు పాల్గొన్నారు.

# సత్యన్నా..సత్యవేడు సమస్యలు చూడన్నా..!

## రెవెన్యూ డివిజన్ కేంద్రం ఏర్పాటుపై నిర్లక్ష్యం...న ఎక్కడ సమస్యలు అక్కడే



మరమ్మతులకు నోచుకోని వంతెన



నేడు సత్యవేడుకు జిల్లా ఇన్‌చార్జి మంత్రి అనగాని సత్యప్రసాద్





సత్యవేడులో ట్రాఫిక్ సమస్య, సత్యవేడు డిగ్రీ కళాశాల. సత్యవేడు ఆర్‌అండ్‌బీ కార్యాలయం

సత్యవేడు, జూలై 6 ప్రభాతవార్త:

తిరుపతి జిల్లా ఇన్‌చార్జి మంత్రి హోదాలో తొలిసారిగా సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో పాల్గొనడానికి సోమవారం నియోజకవర్గ కేంద్రమైన సత్యవేడుకు విచ్చేస్తున్న రాష్ట్ర రెవెన్యూశాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్ దీర్ఘకాలంగా తిష్టవేసిన అనేక సమస్యలకు పరిష్కారం చూపుతారని ఇటు ని యోజకవర్గ వాసులు, అటు టీడీపీ శ్రేణులు ఎదురుచూస్తున్నాయి. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఏడాది పూర్తయినప్పటికీ నియోజకవర్గ పరిధిలో చెప్పుకోదగ్గ అభివృద్ధి కార్యక్రమాలు జరిగిన దాఖలు లేవు. ప్రధానంగా అభివృద్ధి పనులపై సమీక్షలు లేకపోవడం, సమస్యలపై వినతులు ఇచ్చినప్పటికి వాటి పరిష్కారానికి స్పందన లేదని నియోజకవర్గ వాసులు నెత్తినోరు కొట్టుకుం టున్నారు. కొందరు వీఆర్‌వోలు కబ్జాదారులకు మద్దతు పలుకుతూ అర్హులైన పేదలకు న్యాయం చేయలేకపోతున్నారు. కనీసం ప్రజా ఫిర్యాదుల వేదికలో ఇచ్చిన దరఖాస్తులకు న్యాయం చేయకుండా ఏవేవో సమస్యలు ఉన్నాయని చేతులెత్తేస్తున్నారు. ఒక్కటి మాత్రం వాస్తవం గ్రావెల్ మాఫియాకు క్షేత్ర స్థాయిలో పని చేసే సిబ్బంది కొందరు పూర్తి స్థాయి సహకారం అందిస్తున్నారని చెప్పాలి. ఇందు వల్లే మట్టి మాఫియాకు సత్యవేడు అడ్డాగా మారింది. ఇలా అనేక సమస్యలు సత్యవేడును వేధిస్తున్నాయి. వాటిలో ప్రధానంగా కొన్ని...

### న బాబు గారి హామీ పట్టించుకోరు ఏమీ..??

వైసీపీ హయాంలో కొత్తగాఏర్పాటు చేసిన రెవెన్యూ డివిజన్ కేంద్రాల వల్ల సత్యవేడు నియోజకవర్గ వాసులకు అవస్థలను తీసుకువచ్చింది. ఈ నేపథ్యంలో తమకు అధికారం ఇస్తే సత్యవేడులోనే రెవెన్యూ డివిజన్ కేంద్రం ఏర్పాటు చేస్తామని సాక్షాత్తు ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఎన్నికల బహిరంగ సభలో హామీ ఇచ్చారు. ఆ హామీని నెరవేర్చే విషయంలో అధికారులు మీనమేషాలు లెక్కిస్తున్నారు. నియోజకవర్గ పరిధిలోని ఏడు మండలాలను చింపేసిన ఆకులా కొన్ని మండలాలను సూళ్లూరుపేటకు, మరికొన్ని మండలాలను శ్రీకాళహస్తి జత చేయడంతో రెవెన్యూ సమస్యలు సకాలంలో పరిష్కారం కాకపోవడంతో ప్రజలు పడుతున్న ఇబ్బందులు వర్ణనాతీతం మంత్రి ప్రత్యేక దృష్టి పెట్టి సత్యవేడులోనే రెవెన్యూ డివిజన్ కేంద్రం ఏర్పాటు దిశగా చర్యలు ప్రారంభించాలని రైతులు, ప్రజలు విజ్ఞప్తి చేస్తున్నారు. అదే విధంగా దాసుకుప్పం, సత్యవేడులో బైపాస్ రోడ్డుకు చంద్రబాబు ..మీ ఇచ్చారు. ఆ అంశాలపై కూడా మంత్రి చొరవ తీసుకోవాలి.

### న పెద్ద భవనం...ఒకటే ఉరుపు



నియోజకవర్గ కో-ఆర్డినేటర్ శంకర్‌రెడ్డి

బ్రిటిష్ కాలంలో నిర్మించిన విశాలమైన భవన సముదాయంలో ప్రస్తుతం సత్యవేడు తహసీల్దార్ కార్యాలయం కొనసాగుతోంది. చినుకు పడితే భవన సముదాయం పూర్తిగా తడిసి ముద్దవుతోంది. ఈ భవన సముదాయంకు పూర్తి స్థాయి మరమ్మతులు చేయాలని ప్రతిపాదన 12 ఏళ్లుగా ఉంది. ఈ భవన సముదాయం ఆధారంగానే అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికలు నిర్వహించడం జరుగుతోంది. ఎన్నికల నిధులతో పూర్తి స్థాయి ఆధునికీకరణ చేసేందుకు అవకాశాలు వచ్చినప్పటికి వచ్చిన నిధులను దిగమింగి కొందరు పత్తా లేకుండా పోయారు. ఫిర్యాదులు వెల్లువెత్తిన ఈ అంశంపై విచారణ వ్యవహారం అటకెక్కింది. తహసీల్దార్ కార్యాలయంకు పూర్తి స్థాయి మరమ్మతులు చేయించాల్సిన అవసరం ఎంతైనా ఉంది. నాగలాపురం తహసీల్దార్ కార్యాలయం కూడా ఇబ్బందులతో నడుస్తోంది. వాటికి కూడా మరమ్మతులు అవసరం.

### న అరకొర...అవస్థలే మరి

సత్యవేడు తహసీల్దార్ కార్యాలయం కు సిబ్బంది కొరత తీవ్రంగా వేధిస్తోంది. 31 రెవెన్యూ గ్రామాలు, 17 సచివాలయాలు, శ్రీసిటీ తహసీల్దార్ కార్యాలయం పరిధికి వస్తాయి. సిబ్బంది విషయానికొస్తే 17 మంది వీఆర్‌వోలకు కేవలం 8 మంది మాత్రమే ఉన్నారు. ఈ కారణంగా పనులు ఎలా జరుగుతాయో..? కార్యాలయం విషయానికొస్తే హెచ్‌డీటీ, ఎలెక్షన్ డీటీ, రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ పోస్టులు భర్తీ కాకపోవడంతో సమస్యగా మారింది. పై సమస్యలపై మంత్రిప్రత్యేక దృష్టి పెట్టి ఇబ్బందులు తొలగించాల్సి ఉంది. అలాగే నాగలాపురం, కేవీబీ పురం, వరదయ్యపాళెం మండలాల తహసీల్దార్ కార్యాలయాల్లో సిబ్బంది కొరత వేధిస్తోంది.

### న సమీక్షలు లేవండి..!

నియోజకవర్గ స్థాయిలో అభివృద్ధి పనులపై ఇక్కడ ఏడాది కాలంగా సమీక్షలు జరిగిన దాఖలు లేవు. స్థానిక ఎమ్మెల్యే ఆదిమూలం ఇచ్చే వినతులకు జిల్లా అధికార యంత్రాంగంకూడాసరిగా స్పందించడం లేదని ఆరోపణలు గుప్పుమంటున్నాయి. ఉదాహరణకు ఊత్తుకోట-సత్యవేడు రోడ్డు మార్గంలోని వీఆర్ కండ్రిగ సమీపం వద్ద చిన్న పాటి వంతెన వర్షాలకు కొట్టుకుపోయింది. అక్కడ వంతెన ఏర్పాటు విషయం మూడేళ్ళకు పైగా పట్టించుకునే దిక్కు లేదు. కొన్ని శాఖల మండల స్థాయి అధి కారులు సక్రమంగా కార్యాలయాలకు రావడమే లేదు. ఆర్‌అండ్‌బీ పరిస్థితి అధ్వానంగా మారింది. మంత్రి ప్రత్యేక చొరవ తీసుకోవాల్సి ఉంది. శ్రీసిటీకి సత్యవేడు నుంచరి ముఖ ద్వారంగా ఉన్న వీకేఆర్‌పై కాలనీ-చెరివి రోడ్డును పూర్తి స్థాయిలో విస్తరించాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

### అందని దాక్షగా...

కూటమి ప్రభుత్వం అధికారంలోకి రావడంతో పలువురు నామినేటెడ్ పోస్టుల కోసం తీవ్ర ప్రయత్నాలు సాగించారు. ఏడాదికాలంగా కీలకమైన పోస్టులు భర్తీల విషయంలో జాప్యం జరుగుతోంది. ప్రధానంగా నాగలాపురం మండలం సురుటుపల్లి ఆలయ ట్రస్టు బోర్డు ఏర్పాటు విషయంలో జాప్యం జరుగుతోంది. ఫలితంగా ఆలయం-దర్శనాలు కమర్షియల్ వైపుగా అడుగులు వేస్తోందని పలువురు భక్తులు ఆరోపిస్తున్నారు.

## వైఎస్ జగన్ పర్యటనను జయప్రదం చేద్దాం



– మాజీ ఎమ్మెల్యేలు డాక్టర్ సునీల్‌కుమార్, లలితకుమారిలు

బంగారుపాళ్యం, జులై 6 ప్రభాతవార్త: మామిడి రైతులను పరామర్శించడానికి ఈ నెల 9వ తేదీన బంగారుపాళ్యం విచ్చేస్తున్న వైకాపా అధినేత, మాజీ సిఎం వైఎస్ జగన్మోహన్‌రెడ్డి పర్యటనను జయప్రదం చేయాలని మాజీ ఎమ్మెల్యేలు డాక్టర్ సునీల్‌కుమార్, లలితకుమారిలు పిలుపునిచ్చారు. ఆదివారం సాయంత్రం వైకాపా మండల కన్వీనర్ రామచంద్రారెడ్డి స్వగ్రామంలో వైకాపా కార్యకర్తల సమావేశం జరిగింది. ఈ సమావేశానికి హాజరైన మాజీ ఎమ్మెల్యేలు మాట్లాడుతూ జిల్లాలో మండల పరిధిలోని ప్రతి గ్రామం నుండి రైతులు, వైకాపా కార్యకర్తలు అధిక సంఖ్యలో వైఎస్ జగన్ పర్యటనకు విచ్చేసి జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. కూటమి పాలనలో ఎన్నడు లేని విధంగా మామిడి ధరలు పతనం అవడం దారుణమన్నారు. తోతాపురి కనీస ధర కింద కేజీ రూ.12కు కొనుగోలు చేస్తామని ప్రభుత్వం హామీ ఇచ్చినా ఎక్కడా ఒక్క కేజీ సైతం రూ.12కు కొనుగోలు చేసిన దాఖలాలు లేదన్నారు. ఈ సమావేశంలో మాజీ జడ్పీ ఛైర్మన్ కుమార్‌రాజా, వైస్ ఎంపిపి శిరీష్‌రెడ్డి, నాయకులు ప్రకాష్‌రెడ్డి, సుబ్రమణ్యం, గోవిందస్వామి, ప్రవీణ్‌రెడ్డి, థామస్, కామరాజు, సాకీర్, జగదీష్, సర్దార్, వాణిప్రియ తదితరులు పాల్గొన్నారు.

## ఆరోగ్యానికి సిఎం నారా చంద్రబాబునాయుడు పెద్దపీట



చిత్తూరు, జులై 6 ప్రభాతవార్త: ఆరోగ్య సమాజ నిర్మాణానికి సిఎం నారా చంద్రబాబునాయుడు ప్రత్యేక శ్రద్ధ వహిస్తున్నారని ఎమ్మెల్యే గురజాల జగన్మోహన్‌నాయుడు అన్నారు. సిఎం సహాయనిధి కింద ఆరోగ్య సమస్యలపై చికిత్స చేయించుకోవడానికి దరఖాస్తు చేసుకున్న 19 మంది లబ్ధిదారులకు ఆదివారం ఎమ్మెల్యే గురజాల జగన్మోహన్‌నాయుడు లక్ష్మీనగర్‌కాలనీలోని తన నివాసంలో రూ.13.75 లక్షల మెగా చెక్కును వారికి అందజేశారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ సిఎం సహాయనిధి ద్వారా గుడిపాల మండలం నుండి ముగ్గురు, చిత్తూరు అర్బన్ పరిధిలో 9 మంది, చిత్తూరు రూరల్ నుండి 7 మంది లబ్ధిదారులకు మెగా చెక్కును అందించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం నాయకులు కాజూరు బాలాజీ, జయచంద్ర నాయుడు, ఈశ్వర్, మోహన్‌రాజ్, సిఎం విజయ, రఘు, విజయేంద్రవర్మ, వరద, మోహన్‌రెడ్డి, కంద తదితరులు పాల్గొన్నారు.

## నిత్యాన్నదాన పథకానికి లక్ష విరాళం



కాణిపాకం, జులై 6 ప్రభాతవార్త: కాణిపాకం శ్రీవరసిద్ధి వినాయకస్వామివారి దేవస్థానంలో అమలవుతున్న శాశ్వత నిత్యాన్నదాన పథకానికి ఓ భక్తుడు ఆదివారం లక్ష రూపాయలను విరాళంగా అందజేశారు. ఈమేరకు చిత్తూరుకు చెందిన చిన్నస్వామినాయుడు అనే భక్తుడు నిత్యాన్నదానంకు 1,00,116 రూపాయలను విరాళంగా అందజేశారు. దాతలు విరాళ మొత్తాన్ని దాతలు టెంపుల్ ఇన్స్‌పెక్టర్ బాలాజినాయుడుకు అందజేశారు. దాతలకు ఆలయ సం ప్రదాయం ప్రకారం స్వామివారి ప్రత్యేక దర్శనం కల్పించి తీర్థ, ప్రసాదాలను అందజేశారు. ఈకార్యక్రమంలో దాత కుటుంబసభ్యులు పాల్గొన్నారు. ఇదిలా వుండగా తవణంపల్లె మండలం ఎగువ మారేడులపల్లెకు చెందిన బొల్లినేని ధనంజయనాయుడు అనే భక్తుడు శనివారం రాత్రి 1,16,116 రూపాయలను నిత్యాన్నదాన పథకానికి విరాళంగా అందజేశారు. దాత విరాళ మొత్తాన్ని ఆలయ ఏఈఓ రవీంద్రబాబుకు అందజేశారు.

## దిగువమాఘంలో వైభవంగా ద్రౌపదీదేవి కళ్యాణం

తవణంపల్లె, జులై 6 ప్రభాతవార్త:



మండలంలోని దిగువమాఘంలో గ్రామంలో జరుగుతున్న మహాభారత యజ్ఞం కార్యక్రమంలో భాగంగా ఆదివారం శ్రీద్రౌపదీదేవి కళ్యాణం కార్యక్రమంలను వైభవోపేతంగా నిర్వహించారు. ప్రతి ఏటా గ్రామంలోని బహుదానది ఒడ్డున వెలసిన ద్రౌపదీ సమేత ధర్మరాజుల ఆలయంలో 21 రోజుల పాటు జరిగే మహాభారత యజ్ఞం ధర్మకర్త ఆర్.ఉమాపతిరెడ్డి ఆధ్వర్యంలో మాజీ మంత్రి గల్లా అరుణకుమారి, గల్లా రామచం ద్రనాయుడుల సహకారంతో గత నెల 27న ఘనంగా ప్రారంభమైంది. ఈమేరకు ఆదివారం శ్రీద్రౌపదీదేవి కళ్యాణం ఘనంగా నిర్వహించారు. ఆలయంలో అర్చకులు శాస్త్రోక్తంగా కళ్యాణోత్సవాన్ని నిర్వహించారు. అనంతరం దిగువమాఘం, వీర్లగుడిపల్లె గ్రామాల్లో గ్రామోత్స వం నిర్వహించారు. కార్యక్రమంలో ఆలయ ధర్మకర్త ఉమాపతిరెడ్డి, ఉత్సవ ఉభయదారులు మనోరమ పట్టాభినాయుడు, చంద్రావతి పార్థసారథినాయుడు, హర్షిత కుందన్‌కృష్ణలు, పరిసర గ్రామస్థులు, భక్తులు పాల్గొన్నారు.

## భక్తిశ్రద్ధలతో తొలిఏకాదశి పూజలు

సదుం, జులై 6, ప్రభాతవార్త



మండల పరిధిలోని పలు దేవాలయాల్లో ఆదివారం తొలి ఏకాదశిని భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. తిమ్మానాయన పల్లి పంచాయతీ సజ్జలవారిపల్లెలోని శ్రీ లక్ష్మి నరసింహస్వామి ఆలయం, కలకటవారిపల్లె కోదండరాముల ఆలయం, మతుకువారిపల్లె మల్లేశ్వర స్వామి శివాలయం, కొత్తపల్లిలోని శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయం లోను బురగమండ శ్రీ ప్రసన్న వెంకటేశ్వర స్వామి ఆలయం లోను ఉదయం స్వామివార్లకు ప్రత్యేక అభిషేకాలు నిర్వహించారు. అనంతరం స్వామివారిలను విశేషంగా అలంకరించారు. మత్తువారిపల్లెలోని శివాలయం వద్ద అన్నదానం ఏర్పాటు చేశారు.

## ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులోనే ఉంటాం



సదుం, జులై 6, ప్రభాతవార్త తాము ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటామని మాజీమంత్రి, పుంగనూరు శాసనసభ్యులు పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి అన్నారు. ఆదివారం ఎర్రాతి వారి పల్లెలోని ఆయన స్వగృహంలో ఆయన తండ్రి పెద్దిరెడ్డి లక్ష్మిరెడ్డి వర్ధంతి కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా లక్ష్మిరెడ్డి పటానికి పూలమాలు వేసి నివాళులర్పించారు. సమాధి వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ తాము తిరుపతిలో గానీ, సదుంలో గాని, పుంగనూరులో గాని ప్రజలకు ఎప్పుడు అందుబాటులోనే ఉంటామని చెప్పారు. పలువురీ సమస్యలను ఫోన్లో అధికారులతో మాట్లాడి పరిష్కరించారు. ఈ కార్యక్రమంలో తంబళ్లపల్లె ఎమ్మెల్యే పెద్దిరెడ్డి ద్వారకనాదరెడ్డి, జడ్పీ మాజీ వైస్ ఛైర్మన్ పెద్దిరెడ్డి, పుంగనూరు మున్సిపల్ మాజీ ఛైర్మన్ కొండవీటి నాగభూషణం, వైఎస్సార్ సీపీ కార్యదర్శి బైరెడ్డిపల్లె కృష్ణమూర్తి, జిల్లా వ్యవసాయ సలహా మండలి మాజీ సభ్యుడు పెద్దిరెడ్డి సుధీర్ రెడ్డి, పెద్దిరెడ్డి వేణుగోపాల్ రెడ్డి, సోమల మార్కెట్ కమిటీమాజీ ఛైర్మన్ నాగేశ్వర రావు, సోమల జడ్పీటీసీ మోహన్, తదితరులు పాల్గొన్నారు.

## జగన్మోహన్‌రెడ్డి పర్యటనను విజయవంతం చేద్దాం : వైకాపా



చౌడేపల్లి, జులై 6 ప్రభాతవార్త ఈ నెల 9న బంగారుపాళెంలో జరిగే మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి పర్యటనను విజయవంతం చేద్దామని వైకాపా రాష్ట్ర ఉపాధ్యక్షుడు, జడ్పీటీసీ నడింపల్లి దామోధం రాజు పిలుపు నిచ్చారు. స్థానిక వెంకట్రమణ భవనంలో వైకాపా మండలాధ్యక్షుడు గౌడప్పగారి నాగభూషణరెడ్డి అధ్యక్షతన మండలస్థాయి సమావేశం జరిగింది. మండలంలోని 19పంచాయితీల నుంచి అధిక సంఖ్యలో నాయకులు, కార్యకర్తలు పాల్గొని పర్యటనను విజయంతం చేయాలన్నారు. అనంతరం కార్యక్రమం విదివిదానాలను పంచాయతీల వారీగా చర్చించారు. మండల ఉపాధ్యక్షుడు సుధాకర్‌రెడ్డి, బోయకొండ మాజీ ఛేర్మన్ మిద్దింటి శంకరనారాయణ, పార్టీ మండల కార్యదర్శి ఠాణాదార్ నాగరాజ, సర్పంచులు శ్రీరామ్ భరత్‌వరుణ్, కృష్ణారెడ్డి, తొండా శ్రీరాములు, మాజీ ఎంపిపి రుక్మిణమ్మ, నాయకులు రవిచంద్రారెడ్డి, పద్మనాభరెడ్డి, రాంబాణం శ్రీనివాసులు, రంగన్న, సుబ్రమణ్యం, మండలంలోని వైకాపా నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## కాగతి విఆర్‌ఏ మంగమ్మ మృతి

చౌడేపల్లి, జులై 6 ప్రభాతవార్త కాగతి పంచాయతీ విఆర్ఏ మంగమ్మ ఆకస్మికంగా మృతి చెందింది. గత నెల రోజులుగా అనారోగ్యంతో బాధపడుతున్న ఆమెను తిరుపతి స్విమ్స్‌కు తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ మంగమ్మ మృతి చెందింది. తహశీల్దార్ పార్వతి, రెవిన్యూ అధికారులు, సిబ్బంది ఆమె మృతి పట్ల ప్రగాఢ సంతాపాన్ని వ్యక్తం చేసారు.

## నేడు ప్రజా సమస్యల పరిష్కార వేదిక

– కడ పి.డి. వికాస్ మర్మత్



కుప్పం, జులై 6 ప్రభాతవార్త కుప్పం నియోజకవర్గ స్థాయి ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పిజిఆర్ఎస్) కార్యక్రమంను సోమవారం కుప్పం మండల కార్యాలయంలో నిర్వహిస్తున్నట్లు కడ ప్రాజెక్ట్ డైరెక్టర్ వికాస్ మర్మత్ తెలిపారు. ఉదయం 10గంటలనుంచి మధ్యాహ్నం 1గంట దాకా ఈ కార్యక్రమం జరుగుతుందన్నారు. ప్రజలు వివిధ సమస్యలపై అందించే వినతులు నేరుగా సీ్వకరించడం జరుగుతుందన్నారు. ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

## ఆర్టీసీ ఉద్యోగుల సమస్యల పరిష్కారంకు కృషి

– ఆర్టీసీ వైస్ ఛైర్మన్ పిఎస్ మునిరత్నం



కుప్పం, జులై 6 ప్రభాతవార్త ప్రజారవాణా సంస్థ ఆర్టీసీలో ఉద్యోగులు, కార్మికుల సమస్యల పరిష్కారంకు కృషి చేస్తామని ఏపిఎస్ ఆర్టీసీ వైస్ ఛైర్మన్ పిఎస్ మునిరత్నం పేర్కొన్నారు. ఆదివారం ఆయన తూర్పు గోదావరి జిల్లా రాజమహేంద్రవరంలోని ఆర్టీసీ డిపోను సందర్శించి అధికారులు, ఉద్యోగులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నష్టాల్లో ఉన్న ఆర్టీసీని లాభాల బాట పట్టించేందుకు ఉద్యోగులు సహకరించాలని కోరారు. అంచెల ంచెలుగా ఆర్టీసీలో నెలకొన్న సమస్యలను పరిష్కరించేందుకు సిఎం చంద్రబాబునాయుడు, ఛైర్మన్ కొనగళ్ల నారాయణ, రవాణాశాఖ మంత్రి రామ్‌ప్రసాద్‌రెడ్డితో చర్చించి తగు చర్యలు తీసుకుంటామన్నారు. రాజమహేంద్రవరం డిపో పనితీరుపై సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా డిపో అభివృద్ధికి ఆయన తగు సూచనలు చేశారు. సిఎం చంద్రబాబునాయుడు ఆగస్టు 15న ఆర్టీసీలో మహిళలకు ఉచిత ప్రయాణం పథకానికి శ్రీకారం చుడతారన్నారు. కార్యక్రమంలో ఆర్టీసీ అధికారులు, ఉద్యోగులు పాల్గొన్నారు.

## కుప్పం సమగ్రాభివృద్ధి సిఎం చంద్రబాబు లక్ష్యం

– క్లస్టర్ ఇన్‌చార్జ్ కన్నన్



కుప్పంరూరల్, జులై 6 ప్రభాతవార్త కుప్పం ప్రాంత సమగ్రాభివృద్దే సిఎం చంద్రబాబునాయుడు లక్ష్యం అని డికెపల్లి క్లస్టర్ టిడిపి ఇన్‌చార్జ్ కె. కన్నన్ పేర్కొన్నారు. ఆదివారం ప్రభుత్వ విప్ డా॥ కంచర్ల శ్రీకాంత్, ఆర్టీసీ వైస్ ఛైర్మన్ పిఎస్ మునిరత్నం, తెదేపా రాష్ట్ర ఆర్గనైజింగ్ కార్యదర్శి డా॥ బిఆర్ సురేష్‌బాబు ఆదేశాలతో డికెపల్లి ప్రాంతంలో సుపరిపాలనలో తొలిఅడుగు కార్యక్రమంను నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాల్లో లబ్ధి కలిగించడం జరుగుతుందన్నారు. కుప్పం అభివృద్ధి సిఎం చంద్రబాబుతోనే సాధ్యమన్నారు. ఈసందర్భంగా ప్రతి ఇంటికి వెళ్లి ఏడాది పాలనలో జరిగిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు వివరిస్తూ కరపత్రాలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో కోఇన్‌చార్జ్‌తిరుమగళ్, నేతలు డికెపల్లి మణి, ఇర్ఫాన్, ప్రకాష్, రవి, సురేష్, స్వామి, చంద్ర పాల్గొన్నారు.

## సిఎం చంద్రబాబుది ప్రజాహిత పాలన

– మాజీ ఎమ్మెల్సీ గౌనివారి



రామకుప్పం, జులై 6 ప్రభాతవార్త సిఎం చంద్రబాబునాయుడుది ప్రజాహిత పాలన అని మాజీ ఎమ్మెల్సీ గౌనివారి శ్రీనివాసులు పేర్కొన్నారు. ఆదివారం రామకుప్పంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. గత ప్రభుత్వం ప్రజల్ని వేధించిందన్నారు. సిఎం చంద్రబాబునాయుడు అధికారంలో వచ్చాక ప్రజాహిత కార్యక్రమాలు మాత్రం కొనసాగిస్తున్నారన్నారు. రివర్స్ టెండరింగ్ విధానం రద్దు చేశారన్నారు. మత్స్యకారులకు సంబంధించి జిఓ నెం 144ను రద్దు చేశారన్నారు. ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ రద్దుతో పాటు నాలా, చెత్తపన్నులు, ఉచిత ఇసుక కోసం సీనరేజ్ చార్జీలు రద్దు చేశారు. వైకాపా ప్రభుత్వం రద్దు చేసిన అన్న క్యాంటీన్లు మరలా ప్రారంభించారన్నారు. వైకాపా ప్రభుత్వ విధానాలు నచ్చక ప్రజలు 11సీట్లకు పరిమితం చేశారన్నారు. సిఎం చంద్రబాబునాయుడు పేదరిక నిర్మూలనకు పి4 కార్యక్రమంకు శ్రీకారం చుట్టారన్నారు.

## పశువైద్యాధికారి సేవలు ప్రశంసనీయం



పెనుమూరు, జులై 6 ప్రభాతవార్త: అధికారులు చిత్తశుద్ధితో విధులు నిర్వర్తించి ప్రజలకు సేవ చేస్తే వారు ఎక్కడికి వెళ్ళినా ఆదరణ వుంటుందని వైకాపా నాయకులు, ఉగ్రాణంపల్లి సర్పంచ్ మురళీ కుమార్‌రెడ్డి అన్నారు. ఉగ్రాణంపల్లి పశువైద్యాధికారి డాక్టర్ గోపిని సర్పంచ్ మురళీకుమార్‌రెడ్డి ఆదివారం ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మురళీమోహన్‌రెడ్డి మాట్లాడుతూ పశు డాక్టర్ గోపి స్థానికంగా రైతులకు అందుబాటులో వుంటూ గత ఏడు సంవత్సరాలుగా మూగజీవులకు ఎనలేని సేవ చేశారన్నారు. ఆయన ఇక్కడి నుండి బదిలీపై వెళ్ళడం విచారకరం అన్నారు. ఈ కార్యక్రమంలో రైతు నాయకులు రాధాకృష్ణారెడ్డి, అర్జున్‌రెడ్డి, రమణారెడ్డి, రాజశేఖర్‌రెడ్డి, గోవిందరెడ్డి, పశు వైద్య సిబ్బంది నాగేంద్ర బాబు, సుదర్శన్‌రెడ్డి, కిషోర్, రామ్మూర్తిరెడ్డి, భాస్కరయ్య తదితరులు పాల్గొన్నారు.

## కుప్పంలో వివాహంకు హాజరైన తమిళనాడు మంత్రి



కుప్పం, జులై 6 ప్రభాతవార్త తమిళనాడు రాష్ట్ర ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ మంత్రి ఎం. సుబ్రమణియన్ ఆదివారం రాత్రి కుప్పం విచ్చేశారు. స్థానిక టిటిడి కళ్యాణ మండపంలో జరిగిన తమ సమీప బంధువుల వివాహ కార్యక్రమంలో పాల్గొనేందుకు ఆయన కుప్పం వచ్చారు. కళ్యాణ మండపంలో నూతన వధూవరులను ఆశీర్వదించారు. తమిళనాడు మంత్రి పర్యటన సందర్భంగా పోలీసులు బందోబస్తు ఏర్పాటుచేశారు.

# చిత్తూరు డివిజన్

చిత్తూరు, గంగాధరనెల్లూరు, పూతలపట్టు, పలమనేరు, కుప్పం

## దుర్భర జీవితాలను అనుభవిస్తున్న డేటా ఎంట్రీ ఆపరేటర్లు

పూతలపట్టు, జులై 6, ప్రభాతవార్త చిత్తూరు జిల్లాలో 2014 సంవత్సరం నందు కార్వే ద్వారా ప్రభుత్వం డేటా ఎంట్రీ ఆపరేటర్ లను క్లస్టర్ విధానంలో సుమారు వంద మంది నియమించారు. 2014 నుండి 2015 వరకు కార్వే వారి ద్వారా ప్రతినెల గ్రామ పంచాయతీ కార్యదర్శి ఆధ్వర్యంలో జీతాలు నెల నెల ఎటువంటి సమస్యలు లేకుండా తీసుకుంటూ విధులు నిర్వర్తిస్తూ ఉండేవారు కానీ ఆ తర్వాత 2016లో కార్వే సంస్థ డేటా ఎంట్రీ ఆపరేటర్స్‌లను తొలగించబడినది 2016లో కమిషనర్ జనాభా ప్రాతిపదికన గ్రామ పంచాయతీ నుండి 1000 రూపాయలు చెల్లించే విధంగా ఆదేశాలు ఇచ్చి ఉన్నారు. కానీ గ్రామపంచాయతీకి నిధులు వచ్చిన తర్వాతనే జీతాలు చెల్లించాల్సిన పరిస్థితి లేదంటే జీతాలు లేవు ఇప్పటివరకు ఎటువంటి ఉద్యోగ భద్రత లేదు వీరి జీవితాలు అగమ్య గోచరంగా దుర్భర జీవితాన్ని ప్రతిక్షణం ఆత్మకు గోషను అనుభవిస్తూ మండల స్థాయిలో గ్రామస్థాయిలో 2014 నుండి ఇప్పటివరకు అభివృద్ధికి వీరి సేవలను వినియోగించుకుంటున్నారు. కానీ వీరి జీవితాలు నేటికీ అకమ్యకుచరంగా తయారైనాయి ఉమ్మడి రాష్ట్రంలో నియమితులైన డేటా ఎంట్రీ ఆపరేటర్స్‌కు ఆంధ్రాలో మాత్రం అన్యాయం జరిగినదని, తెలంగాణలో గ్రీన్ ఛానల్ ద్వారా నెల నెల జీతభత్యాలు ప్రభుత్వం అందిస్తూ ఉద్యోగ భద్రత కల్పించింది ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం వీరిని పట్టించుకున్న పాపాన లేదు ఇకనైనా డేటా ఎంట్రీ ఆపరేటర్స్ ను ఉద్యోగులుగా గుర్తించి వారికి న్యాయం చేయాలని డేటా ఎంట్రీ ఆపరేటర్స్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నారు.

## ముఖర్జీ పోరాటంతోనే ఆర్టికల్ 370 రద్దు



– బిజెపి నేత జగదీష్

పుంగనూరు, జులై 6, ప్రభాతవార్త దేశానికీ ఒక్క రాజ్యాంగం, ఒకే జెండా ఉండాలని భారత సమైక్యత కోసం ప్రాణాలను త్యాగం చేసిన జనసంఘ్ వ్యవస్థాపక అధ్యక్షులు శ్యామప్రసాద్ ముఖర్జీ జయంతి ఆదివారం పుంగనూరులో ఘనంగా నిర్వహిస్తున్నారు. బిజెపి పట్టణ అధ్యక్షుడు జగదీష్ రాజు ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో నాయకులు కార్యకర్తలు శ్యాంప్రసాద్ ముఖర్జీ కు నివాళులర్పించారు. ముఖర్జీ జయంతిని అరవ పల్లిలో నిర్వహించారు. దేశానికి స్వాతంత్రం వచ్చిన తొలి రోజుల్లో ద్వంద్వ రాజ్యాంగాలు, ఇద్దరు ప్రధానులు రెండు జాతీయ జెండాలు ఉండేలాగున కాశ్మీర్ విభజించి పరిపాలన చేయడాన్ని ఆయన నిరసించారని తెలిపారు. భారతదేశానికి ఒకే రాజ్యాంగం ఒకే జెండా ఉండాలని పోరాడిన ముఖర్జీ కలలను ఏడు దశాబ్దాల అనంతరం ప్రధాని మోడీ ఆర్టికల్ 370 రద్దు చేయడం ద్వారా తీర్చాలని వివరించారు. అలాంటి దేశ భక్తుని జయంతి రోజు ప్రతి ఒక్కరూ ఆయనకి ఘన నివాళులు అర్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు పెద్ద మతం బాబు, టివిఎస్ ప్రసాద్, చంద్ర రాజు, అరవపల్లి వెంకటరెడ్డి, జగన్నాథం, నాగరాజ, సుబ్రమణ్యం రెడ్డి, రమేష్, కార్యకర్తలు పాల్గొన్నారు.

## వైభవంగా సీతారాముల కళ్యాణం



వెదురుకుప్పం, జులై 6 ప్రభాతవార్త : మండలంలోని తిరుమలయ్యపల్లె పంచాయితీ పరిధిలోగల వావిలిచేనులో వైభవపేతంగా సీతారాముల కళ్యాణం నిర్వహించారు. గ్రామంలోని ఆలయంను శుద్ధి చేసి చలువ పందిరిలు వేసి కళ్యాణం కొరకు ఆలయంను ముస్తాబు చేశారు. అయోధ్య నుంచి వచ్చిన రామ, లక్ష్మణ, ఆంజనేయస్వామి ఉత్సవ మూర్తులను కళ్యాణ వేదిక పై కొలువుతీర్చి ప్రత్యేకంగా పట్టు వస్త్రులు, ఆభరణాలు, పూలతో అలంకరించారు. పురోహితుల వేద మంత్రాలు, మంగళవాద్యలు నడుమఅంగరంగ వైభవంగా కనుల పండువగా కళ్యాణ వేడుకలు నిర్వహిం చారు. పురోహితులు నృత్య ప్రదర్శనలతో వేడుకగా కళ్యాణ నిర్వహణ ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. వివాహ వేడుకలు ముగిసిన తరువాత ఉత్సవమూర్తులను గ్రామంలోని పురవీధుల్లో ఊరేగింపు నిర్వహించారు. కోలాట భజనలు, బాణా సంచిపేల్చి ఊరేగింపు నిర్వహించడంతో భక్తులు కొబ్బరికాయలు కొట్టి మొక్కులు తీర్చుకున్నారు. కళ్యాణ వేడుకలు, ఊరేగింపులో చుట్టు ప్రక్కల గ్రామాల నుంచి పెద్ద సంఖ్యలు పాల్గొన్నారు. నరసింహ రెడ్డి పర్యవేక్షలో కళ్యాణం నిర్వహించారు.

## వేణుగోపాలస్వామి ఆలయంలలో శయనేకాదశి పూజలు

చౌడేపల్లి, జులై 6 ప్రభాతవార్త



స్థానిక రుక్మిణీ, సత్యభామా సమేత వేణుగోపాల స్వామి ఆలయంలో శయనేకాదశి పూజలను సాంప్రదాయబద్ధంగా నిర్వహించారు. ఆషాడ శుద్ద ఏకాదశిని తొలి ఏకాదశిగా మహా విష్ణువు యోగనిద్రలోకి ఉపక్రమించే సమయం కాబట్టి ఆలయ ప్రధానార్చకుడు వశిష్టాచార్యుల ఆధ్వర్యంలో వేణుగోపాలస్వామికి విశేషాభిషేకం, అలంకరణగావించారు. ఈ సందర్బా న్ని పురస్కరించుకొని పట్టణంతోపాటు ఇతర ప్రాంతాల నుంచి అధిక సంఖ్యలో పూజలో పాల్గొని స్వామివారి పవిత్ర తీర్థ ప్రసాదాలను గైకొన్నారు.

## చింతచెట్లు నరికేశారు న్యాయం చేయండి...!

–పోలీసులను ఆశ్రయించిన రైతు



చౌడేపల్లి, జులై 6 ప్రభాతవార్త " మా భూమిలోని చింతచెట్లను రాత్రికి రాత్రే కొట్టేశారు న్యాయం చేయండి మహాప్రభో...అంటూ రైతు పోలీసులతో మొరపెట్టుకొన్నాడు. రైతు కథనం మేరకు...మండలంలోని చారాల పంచాయతీ ఒదులపేటకు చెందిన సురేంద్రరెడ్డికి గ్రామానికి సమీపంలోని అగ్రహారంకు వెళ్ళే మార్గంలో 22-13, 22-14సర్వే నంబరులో 2చింతచెట్లు ఉన్నాయి. అదే గ్రామానికి చెందిన అర్జున్‌రెడ్డి తన చింతచెట్లను అక్రమంగా నరికేశాడని రైతు వాపోయాడు. ఎలాంటి ఉత్తర్వులు లేకుండా పొలంలోకి చొరబడి చెట్లను కొట్టేశాడన్నాడు. ఈమేరకు స్థానిక పోలీసులకు ఫిర్యాదు చేసినట్లు వివరించాడు.

## భగవద్గీత అధ్యాయాల సామూహిక పారాయణం

చౌడేపల్లి, జులై 6 ప్రభాతవార్త



స్థానిక కన్యకాపరమేశ్వరీ ఆలయంలో భగవద్గీతలోని 18అధ్యాయాల సామూహిక పారాయణం చేసారు. ఆషాఢమాసం తొలి ఏకాదశిని పురస్కరించుకొని వాసవీ-వనితా క్లబ్ ఆధ్వర్యంలో మహిళలు శ్రీకృష్ణుణునికి విశేష పూజలు నిర్వహించారు. క్లబ్ అధ్యక్షురాలు రంగవల్లి, ఆర్యవైశ్య మహిళా మండలి, వాసవీ-వనితాక్లబ్ సభ్యులు పాల్గొన్నారు.

## కార్మిక హక్కులను కాపాడుకుందాం

– సార్వత్రిక సమ్మెను జయప్రదం చేద్దాం

పుత్తూరు రూరల్, జులై 6 ప్రభాతవార్త:



జులై 9 తేదీ జరిగే సార్వత్రిక సమ్మె జయప్రదం చేయాలని అందుకు అనుసరించాల్సిన వ్యూహం కోసం ఏఐటీయూసీ నగరి నియోజకవర్గం పుత్తూరులో ఏఐటీయూసీ వర్గం పుత్తూ రులో ఏఐటీయూసీ డివిజన్ సమితి సమావేశం అంబేద్కర్ భవన్‌లో జరిగింది. ముఖ్య అతిథులుగా ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షుడు చంద్రశేఖ ర్‌రెడ్డి హాజరై మాట్లాడుతూ జులై 9న జరుగుతున్న సార్వత్రిక సమ్మెలో కార్మిక సత్తా చాటాలని కేంద్ర కార్మిక సంఘాలు పిలుపునిచ్చాయి. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలపై సమర శంఖం పూరించాయి. జులై 9న జరిగే సార్వత్రిక సమ్మె 22వ సార్వత్రిక సమ్మె కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలు, ముఖ్యంగా 29 కార్మిక చట్టాలు రద్దు చేసి నాలుగు లేబరు కోడ్‌లను తీసుకురావడం జరిగిందని, భవన నిర్మాణ కార్మిక సంక్షేమ చట్టం తిరిగి పునరుద్దరిస్తామని కూటమి నేతలు ఇచ్చిన వాగ్దానం చేసి అధికారంలోకి వచ్చి ఏడాది గడుస్తున్నా హామీలు అమలు చేసే చిత్తశుద్ధి కూటమి ప్రభుత్వానికి లేదని ఆయన అన్నారు. కార్యక్రమంలో పుత్తూరు డివిజన్ నాయకులు మహేష్, గోపి, హేమావతి, చాముండేశ్వరి, శ్రీనివాసులు, మారెమ్మ, ధనలక్ష్మి, ఎం.ఆర్.పల్లి శ్రీనివాసులు, కృష్ణారెడ్డి, మణి, రమణ, సెల్వరాజ్ ఆచారి, అభి, రవి తదితరులు పాల్గొన్నారు.

## వైభవంగా శ్రీవారి తొలి ఏకాదశి



పుంగనూరు రూరల్, జులై 6 ప్రభాతవార్త: పట్టణంలోని శ్రీ కళ్యాణ వెంకటరమణ స్వామి ఆలయంలో ఆదివారం తొలి ఏకాదశి పర్వదినం సందర్భంగా విశేష పూజలు నిర్వహించారు. భక్తులు తెల్లవారుజామునే ఆలయానికి చేరుకుని స్వామివారిని దర్శించుకున్నారు. అర్చకులు సుప్రభాత సేవ అనంతరం శ్రీవారిని ప్రత్యేకంగా అలంకరించి పూజాది కైంక ర్యాలు నిర్వహించారు. అనంతరం ఉత్సవమూర్తులను అలంకరించి అద్దాల మండపంలో కొలువుదీర్చారు.

## ఆశ కార్మికులను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలి

– 26 వేలు వేతనం ఇవ్వాలి

పుత్తూరు రూరల్, జులై 6 ప్రభాతవార్త:



ఏఐటీయూసీ అనుబంధం సంఘమైన ఆంధ్రప్రదేశ్ ఆశ వర్కర్స్ యూనియన్ తిరుపతిజిల్లా కౌన్సిల్ సమావేశం పుత్తూరు అంబేద్కర్ భవన్‌లో జిల్లా అధ్యక్షురాలు కె.హేమావతి అధ్యక్షతన జరిగింది. ముఖ్య అతిథులుగా ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షుడు చంద్రశేఖర్‌రెడ్డి హాజరై మాట్లాడుతూ ఆశ కార్మికులను మెడికల్ ఉద్యోగులుగా గుర్తించి 26 వేలు వేతనాన్ని ఇవ్వాలని రికార్డులను ప్రభుత్వమే ఉచితంగా పంపిణీ చేయాలని ఏఎన్ఎం ప్రమోషన్స్‌లో ఆశలకు వెయిటేజీ కల్పించాలని పీహెచ్‌సీలలో మౌలిక సదుపాయాలు కల్పించాలని ఉద్యోగ భద్రత కల్పించాలని, టీఏ, డీఏ ఇవ్వాలని గ్రాట్యూటీ సౌకర్యం కల్పించాలని ఖాళీలను వెంటనే భర్తీ చేయాలని, గ్రూప్ ఇన్సూరెన్స్ సౌకర్యం ఆశ వర్కర్ల అందరికి కల్పించాలని, ఆశ కార్యకర్త అందరికి ప్రధాన మంత్రి గరీబ్ కళ్యాణ్ ప్యాకేజీ(పిఎంజీకేపీ) ఇన్సూరెన్స్ పథకం కింద 50 లక్షలు చెల్లిస్తామని వాగ్దానం చేసి రాష్ట్రంలో ఇప్పటి వరకు ఒక్క ఆశ కార్యకర్తకు కూడా ఒక్క రూపాయి ఇవ్వలేదని ఆరోపించారు. ఇచ్చిన మాటను నిలబెట్టుకోలేని పరిస్థితుల్లో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఉన్నాయని అందు కోసం జులై 9 తేదీ జరిగే సార్వత్రిక సమ్మెలో ఆశ కార్మికుల సమస్యల పరిష్కారం కోసం ఆశ వర్కర్లందరూ పెద్ద ఎత్తున పాల్గొనాలని సమావేశం తీర్మానించింది. అలాగే పుత్తూరు, శ్రీకాళహస్తి, గూడూరు, తిరుపతి, చంద్రగిరిలో జరిగే మహాసభలు జరుపుకుని జిల్లా మహాసభలను ఆగస్టు 17 తేదీ పుత్తూరులో నిర్వహించాలని, అలాగే రాష్ట్ర 3వ మహాసభలు కడప పట్టణంలో ఆగస్టు 30, 31 తేదీల్లో జరగనున్నాయని జిల్లా రాష్ట్ర మహాసభల విజయవంతానికి ప్రతి ఆశ కార్మికురాలు కృషి చేయాలని తెలిపారు. సమావేశంలో జిల్లా అధ్యక్ష కార్యదర్శులు హేమావతి, చాముండేశ్వరి, జిల్లా నాయకులు వాణి, ప్రసన్న, స్వర్ణ, వెంకట రమణమ్మ, ఈశ్వరి తదితరులు పాల్గొన్నారు.

## బంగారయ్య రాయల్ కుటుంబాన్ని పరామర్శించిన రోజా

పుత్తూరు రూరల్, జులై 6 ప్రభాతవార్త:



పుత్తూరు పట్టణం లక్ష్మీనగర్ కాలనీలో నివాసం ఉండే డి.బంగారయ్య రాయల్ ఇటీవల ఆకస్మికంగా మృతి చెందడంతో ఆదివారం మాజీ మంత్రి రోజా ఆయన నివాసానికి వెళ్లి చిత్రప టానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం వారి కుమారులు, కుటుంబ సభ్యు లను పరామర్శించి ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు. వైసీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## బాబు ష్యురిటీ భవిష్యత్ గ్యారంటీ అంటూ ప్రజలను దగా చేసిన సిఎం



– మాజీ డిప్యుటీ సిఎం నారాయణస్వామి

పాలసముద్రం, జులై 6 ప్రభాతవార్త: సిఎం చంద్రబాబునాయుడు ఎన్నికల ముందు బాబు ష్యురిటీ భవిష్యత్తు గ్యారంటీ అంటూ ఒక అందమైన అబద్దంను సృష్టించి ప్రచారం చేసి ప్రజలను పచ్చి దగా చేసి మోసం చేశారని మాజీ డిప్యుటీ సిఎం నారాయణస్వామి అన్నారు. రాష్ట్రంలో మోసం అనే పేరు వింటే సిఎం నారా చంద్రబాబునాయుడు గుర్తుకు వస్తారని, మోసాలకు బ్రాండ్ అంబాసిడర్ చంద్రబాబునాయుడు అని ఆయన ఎద్దేవా చేశారు. పాలసముద్రంలో శనివారం సిఎం చంద్రబాబునాయుడు చేసిన మోసాలను గుర్తు చేస్తూ మాజీ డిప్యుటీ సిఎం ఇంటింటికి వంచన అనే కార్యక్రమం మాజీ డిప్యుటీ సిఎం నారాయణస్వామి నియోజకవర్గ వైకాపా ఇన్‌ఛార్జీ కృపాలక్ష్మీ, మండల వైకాపా అధ్యక్షులు తులసీయాదవ్‌తో కలిసి నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ డిప్యుటీ సిఎం నారాయణస్వామి మాట్లాడుతూ ప్రభుత్వంలో ప్రజలకు న్యాయం జరగడం లేదని, ప్రజలకు న్యాయం కోసం వైకాపా ముందుండి పోరాటం చేస్తోందన్నారు. ఈ సందర్భంగా అధికార పార్టీకి చెందిన 9 కుటుంబాలు నారాయణస్వామి సమక్షంలో వైకాపా పార్టీ కండువా కప్పుకుని పార్టీలో చేరారు. అలాగే ఈ సందర్భంగా మాజీ డిప్యుటీ సిఎం నారాయణస్వామి జిడి నెల్లూరు నియోజకవర్గంలో జరుగుతున్న ప్రకృతి వనరుల ధ్వంసంపై ఎల్ఇడి స్క్రీన్లపై ప్రదర్శించి ప్రజలందరికీ తెలియజేశారు.

# హౌసింగ్ కేటాయింపుల్లో అవకతవకలు: మంచినీటి సమస్య

## తొలిఅడుగులో ఎంఎల్ఏ గుర్తింపు

శ్రీకాళహస్తిరూరల్,జూలై 6 ప్రభాతవార్త

శ్రీకాళహస్తి మండలంలోని జగ్గరాజుపల్లిపంచాయతీలో భారీ ఎత్తున హౌసింగ్ కేటాయింపుల్లో భారీ ఎత్తున అవకతవకలుజరిగినట్లు తన దృష్టికి వచ్చిందని దీనిపై సమగ్ర విచారణకు హౌసింగ్ అధికారులను ఆదేశించారు. ఆదివారం 'కూటమి సుపరిపాలనలో తొలిఅడుగు' కార్యక్రమాల్లో భాగంగా ఆయన జగ్గరాజుపల్లిలో పర్యటించారు. గ్రామస్తులు పూల మాలలతో స్వాగతం చెప్పి సమస్యల నివేదికను అందించారు.గత వైకాపా పాలనలో జగనన్న కాలనీల పేరుతో నిరుపేదలకు టోపి వేసారన్నారు. నిరుపేదలకు సంబంధించిన ఇళ్ళ కేటాయింపుల్లో అన్యాయం జరిగిందని వారికి న్యాయం చేయటానికి సంబంధిత శాఖ అధికారులను ఆదేశించామన్నారు.కాగా ఈ గ్రామంలో మరో జటిలమైన సమస్య మంచినీటి సమస్య అన్నారు.ఈ సమస్యను అధిగమించటానికి ఆర్ఓ ప్లాంట్ ఏర్పాటు చేయమని



ఆదేశించామన్నారు.ఇక అంగన్‌వాడికి కావాల్సినంత స్థలం ఉందని విద్యార్థులకు ఉపయోగపడే ప్రణాళికలను అమలు చేస్తామని ప్రకటించారు. ఏడాది కూటమి పాలనలో ఎన్నో సంక్షేమ కార్యక్రమాలు చేపట్టామన్నారు. ఒక్క జగ్గరాజు పల్లిలో సుమారు రూ.12కోట్లు ఆర్థిక వెసులుబాటు కల్పించామన్నారు. ఎవరికి అన్యాయం జరిగినా తాను సహించనన్నారు. ఈ సందర్భంగా ఆయన ఇంటింటికి వెళ్ళి ప్రభుత్వం అందిస్తున్న పెన్షన్లు, తల్లివందనం,ఉచిత గ్యాస్ గురించి వివరిస్తూ ఇంకా ప్రభుత్వం నుంచి ఏం కావాలని కోరుకుంటున్నారో అడిగి తెలుసుకున్నారు. కొందరు పెన్షన్లు తొలగించారని,తమ పేరుతో ఇళ్ళను ఆక్రమించుకున్నారని ఫిర్యాదు చేసారు. ఈ కార్యక్రమాల్లో మాజీ మార్కెటింగ్ కమిటి అధ్యక్షుడు రంగినేని చెంచయ్యనాయుడు, తెలుగుదేశం నాయకులు చెలికం పాపిరెడ్డి, తాటిపర్తి రవీంద్రనాథ్‌రెడ్డి, కృష్ణయాదవ్,కామేష్ యాదవ్, మనోహర్, మల్లికార్జున్ నాయుడు వెంకటేశ్వరులు నాయుడు గ్రామస్థులు పాల్గొన్నారు.

## గిరిజన కాలనీలో బోరు ఏర్పాటు



**శ్రీకాళహస్తిరూరల్,జూలై 6 ప్రభాతవార్త** ఏర్పేడు మండలంలోని సరస్వతి కండ్రిగ పంచాయతీలోని ఎలకల మిట్ట గిరిజన కాలనీలో ఎంతో కాలంగా మంచినీటి సమస్యతో సతమతమయ్యే వారు. ఈ సమస్యను మండలపార్టీ అధ్యక్షుడు పేరం నాగరాజ నాయుడు శాసనసభ్యుడు సుధీర్‌రెడ్డి దృష్టికి తెచ్చానని ఆయన స్పందించి వెంటనే దాహార్తి తీర్చటానికి సంబంధిత అధికారులకు ఆదేశించారన్నారు. బోరును ఆదివారం కూటమి సుపరిపాలనలో తొలిఅడుగు కార్యక్రమాలకు హాజరైన పేరం నాగరాజనాయుడు ప్రారంభించారు. సమస్య ఎంఎల్ఏ దృష్టికి తెచ్చిన 24గంటల్లో పరిష్కరించారన్నారు. అలాగే బస్సుకు కరెంటు తీగలు తగులుతున్నాయని వివరించగా విద్యుత్‌శాఖ అధికారులను పంపి వెంటనే తొలగించారని, పనులు చేసే శాసనసభ్యుడు సుధీర్‌రెడ్డి అన్నారు.ఈ సందర్భంగా గిరిజనులు నాగరాజ నాయుడును సత్కరించారు.ఆయనతో పాటు మండల పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## వీరభద్రస్వామి ఆలయంలో తొలిఏకాదశి పూజలు

### దర్శించుకున్న మాజీ ఎంఎల్ఏ



**తొట్టంబేడు,జూలై 6 ప్రభాతవార్త** తొట్టంబేడు మండలంలో చిన్న సింగమాల గ్రామంలో మహిమాన్విత మైన వీరభద్రస్వామి ఆలయంలో 'తొలిఏకాదశి' పూజలు నిర్వహించారు. హిందువుల పండగలు ఈ ఏకాదశి నుంచి ప్రారంభమౌతాయి. ఈ నేపధ్యంలో కలియుగ దైవం వెంకటేశ్వరస్వామికి ఎంతో ప్రాముఖ్యత ఉంది. ఈ నేపధ్యంలో సింగమాల గ్రామంలో వెలసిన వీరభద్రస్వామి ఆలయంలో వెలసిన స్వామికి ప్రత్యేక పూజలు,అభిషేకాలు నిర్వహించారు. చుట్టుపక్కల గ్రామాలకు చెందిన ప్రజలు హాజరై పూజలు జరుపుకున్నారు. విష్ణుమూర్తి యోగనిద్రనుంచి మేల్కొనే రోజు కాబట్టి తొలిఏకాదశి పూజలు నిర్వహించారు.ఇక్కడ సహస్రఘట్టాభిషేకం నిర్వహించారు. చుట్టుపక్కల గ్రామాలకు సంబందించిన భక్తులు కలశాలతో నీళ్ల తెచ్చి అభిషేకాలకు అందించారు. మధ్యాహ్నం ప్రజలకు సహపంక్తి భోజనాలు అందించారు. కాగా రాత్రి నంది సేవను నిర్వహించారు.ఈ సందర్భంగా మాజీ శాసనసభ్యుడు బియ్యపు మధుసూధనరెడ్డి స్వామి వారిని దర్శించుకున్నారు.ఆయనతో పాటు మాజీ ధర్మకర్తల మండలి మాజీ చైర్మెన్ శ్రీనివాసులు,వైకాపా నేతలు పగడాలరాజు, శివయాదవ్,పఠాన్ ఫరీధ్ ఖాన్, మున్నారాయల్,బుల్లెట్ జయశ్యాం, కంఠా ఉదయ్,రామచంద్రారెడ్డి, హరినాధ్‌నాయుడు,పెరుమాళ్ చౌదరి, రమేష్,అస్లం,ఫజల్,బాబు జయకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## ధర్మరాజుల తిరునాళ్లలో ఎంజిఎం సేవలు

తొట్టంబేడు,జూలై 6 ప్రభాతవార్త



శ్రీకాళహస్తీశ్వరాలయ కార్యనిర్వహణాధికారి డి.బాపిరెడ్డి అభ్యర్థనమేరకు ఎంజిఎం కార్పొరేట్ ఆసుపత్రి నిర్వాహకులు గూడ్లూరు మయూర్ సేవలను అందించారు. ఆదివారం ఆలయం సమీపంలో ఆసుపత్రి అంబులెన్స్‌ను అందుబాటులో ఉంచారు. అలాగే ఉచిత వైద్యశిబిరాన్ని నిర్వహించారు. అత్యవసర వైద్యసేవలను అందించారు. ఈ సందర్భంగా మయూర్ మాట్లాడుతూ ప్రజల ఆరోగ్య దృష్ట్యా ఎంజిఎం ఆసుపత్రి ఎప్పటికి ముందుంటుందని వివరించారు.

## కొణతనేరిలో సుపరిపాలన తొలి అడుగు

తొట్టంబేడు, జూలై 6 ప్రభాతవార్త



గ్రామాల్లో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను గుర్తించటానికి, ఇప్పటి వరకు ఇచ్చిన పథకాలను వివరించటానికి రాబోవు రోజుల్లో ప్రభుత్వం నుంచి ఏమి కోరుకుంటుందో తెలుసుకోవటానికి 'సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమాలను' ముఖ్యమంత్రి ఏర్పాటు చేసినట్లు మండల పార్టీ అధ్యక్షుడు రావిళ్ళ మునిరాజానాయుడు అన్నారు.ఆదివారం తెలుగుదేశం నాయకుడు స్వర్గీయ పోతుగుంట గురవయ్య నాయుడు స్వగ్రామంలో కార్యక్రమాలను ఏర్పాటు చేసారు. ఇక్కడ గాలి చలపతి నాయుడు, గాలి మురళీ నాయుడులు ఘనస్వాగతం పలికారు. ప్రభుత్వం అందిస్తున్న తల్లికి వందనం,ఎన్‌టిఆర్‌భరోసా,గ్యాస్ సబ్సిడీలకు సంబంధించి ప్రజల నుంచి మంచి స్పందన వచ్చింది.ఈ కార్యక్రమాల్లో నాయకులు లెక్కల మురళినాయుడు, యువత అధ్యక్షుడు పవన్ నాయుడు,మల్లారపు శంకర్‌నాయుడు, రామకృష్ణమ నాయుడు,దామదర్‌నాయుడు,పద్మనాభనాయుడు,కొన్నలిరమేష్, కనపర్తి శంకరనాయుడు, పాల్గొన్నారు.

## ఉత్సవాలు మన సంప్రదాయాలకు నిదర్శనం

### బియ్యపు మధుసూధనరెడ్డి



శ్రీకాళహస్తి,జూలై 6 ప్రభాతవార్త

శ్రీకాళహస్తి మాజీ శాసనసభ్యుడు బియ్యపు మధుసూధనరెడ్డి ఆయన అనుచరులు ఆదివారం పలు కార్యక్రమాల్లో పాల్గొన్నారు. పట్టణంలోని ద్రౌపదీ సమేత ధర్మరాజుల ఆలయంలో జరుగుతున్న బ్రహ్మోత్సవాల సందర్భంగా మాజీ శాసనసభ్యుడు మధుసూధనరెడ్డి తన అనుచరులతో స్వామి అమ్మవార్ల ను దర్శించుకున్నారు. అలాగే అగ్నిగుండం వద్ద పూజలు జరిపారు.ఆలయంలో స్వామి అమ్మవార్ల పూజారులు శేష వస్త్రాలను అందించారు. కాగా తొట్టంబేడు మండలంలోని వీరభద్రస్వామి ఆలయంలో స్వామి వారిని దర్శించుకొని పూజలు జరిపారు. కాగా శ్రీకాళహస్తి మండలంలోని తొండమనాడు అభయ వెంకటేశ్వరస్వామిని దర్శించుకున్నారు. తొలిఏకాదవి పూజలు జరుపుకున్నారు. ఆయనతో పాటు పార్టీ నాయకులు అంజూరు తారక శ్రీనివాసులు పగడాలరాజు తదితరులున్నారు.

## తమిళనాడు గవర్నర్‌కు టిటిడి చైర్మన్ స్వాగతం

తిరుమల,జూలై 6ప్రభాతవార్తప్రతినిధి:



శ్రీవారి దర్శనార్థం ఆదివారం రాత్రి తిరుమలకు వచ్చిన తమిళనాడు గవర్నర్ ఆర్‌న్ రవికి టిటిడి చైర్మన్ బిఆర్ నాయుడు సాదర స్వాగతం పలికారు. పద్మావతి అతిధిగృహం వద్ద పుష్పగుచ్ఛంతో స్వాగతంపలికి మర్యాదపూర్వకంగా స్వామివారి శేషవస్త్రంతో సన్మానించారు .

## పూర్ణాహుతి: అగ్నిగుండం వెలిగింపు



**శ్రీకాళహస్తి,జూలై 6 ప్రభాతవార్త** ద్రౌపదీ సమేత ధర్మరాజుల స్వామి ఆలయంలో జరుగుతున్న బ్రహ్మోత్సవాల్లో భాగంగా ఆదివారం అగ్నిగుండం ప్రవేశానికి సంబంధించిన అగ్నిగుండంను శాస్త్రోక్తంగా వెలిగించారు. ఉదయం దుర్యోధన వధ తరువాత ఆలయంలోని హోమం నుంచి అగ్ని కణికలను తీసుకొచ్చి అగ్నిగుండంను పూజలు జరిపి శాస్త్రోక్తంగా వెలిగించారు. ఈ కార్యక్రమాల్లో పూజారులు పురుషోత్తం, తులసిలు గుమ్మడి కాయ కొట్టి అగ్నిగుండాన్ని వెలిగించారు.డెప్యూటి ఇఓ ఎన్ ఆర్ కృష్ణారెడ్డి, ఆలయాల ఇన్‌చార్జి ఎఇఓ హేమామాలిని,చిన్న ఆలయాల ఇన్‌చార్జి లక్ష్మయ్యలు, శ్రీహరి,రవి, తదితరులు హాజరయ్యారు.

## జనసేనచే అన్నదానం

శ్రీకాళహస్తి,జూలై 6 ప్రభాతవార్త



శ్రీకాళహస్తీశ్వరాలయానికి అనుబంధంగా నిర్వహిస్తున్న ద్రౌపదీ సమేత ధర్మరాజుల స్వామి ఆలయం లో జరుగుతున్న బ్రహ్మోత్సవాల సందర్భంగా ఆదివారం జనసందోహం అత్యధికంగా ఉండటంతో జనసేన ఉమ్మడిజిల్లాల కార్యదర్శి కొట్టేసాయి సారధ్యంలో వేలాది మంది భక్తులకు అన్నదానం,మజ్జిగ పంపిణి కార్యక్రమాలను ఏర్పాటు చేసారు.ఈ కార్యక్రమాల్లో కుమార్,బలిజసంఘ నాయకుడు పగడాల ప్రతాప్,ఇర్ల చిరంజీవి, పేట చంద్ర,సూరిబాబు,పర్వతాల హరికృష్ణ,మహేష్, శ్రీను,లక్ష్మణ్ మణి, సురేష్,చందు,రాజా,నవీన్, చంద్రశేఖర్,కవిత తదితరులు పాల్గొన్నారు.

## శ్యామ్ ప్రసాద్ ముఖర్జి జయంతి వేడుకలు



**శ్రీకాళహస్తి,జూలై 6 ప్రభాతవార్త** భారత జనసంఘ్ వ్యవస్థాపకులు డాక్టర్ శ్యాంప్రసాద్ ముఖర్జి జయంతి వేడుకలను బిజెపి పట్టణ కార్యాలయంలో ఏర్పాటు చేసారు. బిజెపి రాష్ట్ర కార్యదర్శి స్థానిక నాయకుడు కోలా ఆనంద్‌కుమార్ అధ్యర్యంలో ముఖర్జీ పటాన్ని ఏర్పాటు చేసి పూజలు జరిపారు. నివాళులర్పించారు. ఈ సందర్భంగా ముఖర్జీ గురించి వివరిస్తూ విద్యావేత్తా, విద్యాసంస్థల చైర్మెన్‌గా పని చేస్తూ భారత స్వాతంత్ర్య పోరాటంలో పాల్గొన్నారని వివరించారు. నెహ్రూక్యాబినెట్‌లో పరిశ్రమల శాఖ మంత్రిగా పని చేసారన్నారు.అలాంటి నాయకుని సేవలను సదా స్మరించుకోవాలని ఆనంద్ పిలుపు నిచ్చారు.ఈ కార్యక్రమాల్లో కండేటి గోపాల్, మేళాగారం సుబ్రమణ్యం రెడ్డి, అమర్‌నాథ్,డిల్లి కుమార్,గోపాల్, వాసుయాదవ్,భరత్‌నాయుడు,యతీష్,సాయి.సురేష్,ధనూష్,అనిల్,హరీష్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా వ్యతిరేక విధానాలకు నిరసనగా ఎఐటియుసి ర్యాలి

శ్రీకాళహస్తి,జూలై 6 ప్రభాతవార్త



భారత ప్రధాని నరేంద్రమోదీ ప్రజా,కార్మిక,కర్షక వ్యతిరేక విధానాలకు నిరసనగా ఈ నెల 9న జరగబోయే దేశ వ్యాప్త సమ్మెకు సహకరించాలని ఇందుకు ప్రతి ఒక్కరు చైతన్యవంతుల్ని కావాలని కోరుతూ ఆదివారం ఎఐటియుసి సాధర్యంలో పట్టణంలో భారీ ఎత్తున ర్యాలి నిర్వహించారు. పట్టణంలోని పానగల్ పంచాయతీరాజ్ అతిధి గృహం నుంచి డాక్టర్‌బాబాసాహెబ్ అంబేద్కర ఆర్‌టిసి కూడలి వరకు ర్యాలి నిర్వహించారు.కార్మికులను కట్టుబానిసలుగా నాలుగు లేబర్ కోర్టులను రద్దు చేయాలని డిమాండ్ చేసారు.ఈ కార్యక్రమాల్లో పెనగడం గురవయ్య,కత్తిరవి, అంగేరి పుల్లయ్య,గంధం మణి,వెంకటేశ్, వేణు,రాధమ్మ,రేవతి,లాల్‌బాషా, జమాల్,అన్వర్‌బాషా, ప్రవళిక, చిరంజీవి,కార్తీక్ సాయి, మల్లికార్జున్ పాల్గొన్నారు

## రాష్ట్ర వైకాపా సంయుక్త కార్యదర్శిగా సిరాజ్



**శ్రీకాళహస్తి,జూలై 6 ప్రభాతవార్త** రాష్ట్ర వైకాపా సంయుక్త కార్యదర్శిగా శ్రీకాళహస్తికి చెందిన మైనారిట నాయకుడు మాజీ తిరుపతి జిల్లా వక్ఫ్‌బోర్డు చైర్మెన్ షేక్ సిరాజ్‌బాషాను నియమిస్తూ పార్టీ నాయకుడు ఉత్తర్వులు జారి చేసారు.మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్‌రెడ్డి పార్టీని బలోపేతం చేయటానికి గ్రామ మండల,మున్సిపల్,నియోజకవర్గ స్థాయిలో పార్టీ పదవులను తాయిలంగా అందిస్తున్నారు. ఈ సందర్భంగా సిరాజ్ మాట్లాడుతూ పార్టీ ఆదేశాలను స్థానిక మాజీ ఎంఎల్ఏ బియ్యపు మధుసూధనరెడ్డితో కలసి పార్టీ కార్యక్రమాలను అమలుకు సహకరిస్తామన్నారు. తనకు రాష్ట్ర స్థాయిలో గుర్తింపు రావటానికి కారణం మాజీ మంత్రి పెద్దరెడ్డి రామచంద్రారెడ్డి, రాజంపేట పార్లమెంటు సభ్యులు మిధున్‌రెడ్డిలకు ధన్యవాదాలు తెలిపారు. పార్టీని జిల్లాలో బలోపేతం చేయటానికి జిల్లా అధ్యక్షులు భూమన కరుణాకర్‌రెడ్డి కృషి చేస్తున్నారని రాబోవు ఎన్నికల్లో పార్టీని విజయపథంలో నడుపుటకు మైనారిటిలను ఉత్తేజపరుస్తామని వివరించారు.

## జాతీయ అవార్డు అందుకున్న అంగన్‌వాడిలను సత్కారం

శ్రీకాళహస్తిరూరల్, జూలై 6 ప్రభాతవార్త



జాతీయ స్థాయిలో నిర్వహించిన సర్వేలో శ్రీకాళ హస్తి మండలం జగ్గరాజుపల్లిలోని మహిళలకు జాతీయ స్థాయి అవార్డులు రావటం గర్వకారణంగా ఉందని శాసనసభ్యుడు బొజ్జల సుధీర్‌రెడ్డి అన్నారు.ఆదివారం ఆయన సుపరిపాలనలో భాగంగా తొలిఅడుగు వేసిన సందర్భంగా ఆయన దృష్టికి అంగన్‌వాడిలకు జాతీయ అవార్డు వచ్చిందని వివరించారు. వెంటనే స్పందించిన ఎంఎల్ఏ సుధీర్‌రెడ్డి వారికి సన్మానం ఏర్పాటు చేయమంటూ ఆదేశించారు.అంగన్‌వాడి కార్యకర్త బుజ్జమ్మ, లక్ష్మీలకు అవార్డులు లభించాయి.వారిని దుశ్శాలువలతో సత్కరించారు. ఈ కార్యక్రమాల్లో గర్భవతులకు సీమంతాలు, ఏడు నెలల పిల్లలకు అన్నప్రాసన, మూడు సంవత్సరాల పిల్లలకు అక్షరాభ్యాసం, పోషక ఆహారాన్ని అందించారు.అంగన్‌వాడి సెంటర్‌ను పర్యవేక్షించారు. ఇక్కడ బోర్‌వెల్ వేయటానికి ట్యాంక్ నిర్మాణానికి సంబందించి భరోసా ఇచ్చారు.ఈ కార్యక్రమాల్లో సిడిపిఓ శాంతి దుర్గా,సూపర్‌వైజర్లు పాల్గొన్నారు.

# చక్కటి ఏర్పాట్లు: స్నానాలకు ప్రత్యేక ఏర్పాట్లు \ భక్తుల ప్రసంశ

శ్రీకాళహస్తి,జూలై 6 ప్రభాతవార్త

శ్రీకాళహస్తీశ్వరాలయానికి అనుబంధంగా ఉన్న ఆలయాల్లో ద్రౌపదీ సమేత ధర్మరాజుల ఆలయంలో నిర్వహిస్తున్న బ్రహ్మోత్సవాల్లో భాగంగా ఆదివారం ఉత్సవాల నిర్వహణకు ముందు స్థానిక శాసనసభ్యుడు బొజ్జల సుధీర్‌రెడ్డి ఆలయ ఇఓ టి.బాపిరెడ్డికి స్పష్టమైన సూచనలు చేసారు. వేలాది మంది హాజరయ్యే ఉత్సవాల్లో ఎలాంటి ఒడుదుడుకుల్లేకుండా చర్యలు తీసుకొనుటకు సూచించారు. దాంతో మూడు రోజులుగా ఆలయం వద్దనే ఇఓ బాపిరెడ్డి, డెప్యూటి ఇఓ కృష్ణారెడ్డి,ఇఇ మురళీధర్‌రెడ్డి తిష్టవేసి ఓ వైపు దుర్యోధన దుశ్శాసన వధ,మరో వైపు పొంగళ్ళకు ఏర్పాట్లు చేసారు. అలాగే పోలీసులతో చర్చించి ట్రాఫిక్‌ను మళ్ళించుటకు చొరవచూపారు. అంతేకాక ఉత్సవాలలో సమయపాలనకు ప్రాధాన్యత ఇచ్చారు. ధర్మరాజుల స్వామి తిరునాళ్ళ సందర్భంగా నిర్వహించే అగ్నిగుండ ప్రవేశానికి గతంలో సువర్ణముఖి నదిలో స్నానమాచరించే వారు. అయితే అది దూరం కావటంతో దేవస్థానం భక్తుల సౌకర్యార్థం వైష్ణవ కోనేరులో ఏర్పాటు చేయాలని ఆదేశించారు. అయితే ఇక్కడ ముందుజాగ్రత్తగా దేవస్థానం బోర్డులు ఏర్పాటు చేసింది. కోనేరులో దిగరాదని గట్టు మీద స్నానాలు ఆచరించాలని సూచనల బోర్డులు ఏర్పాటు



చేసింది. ఈ కోనేరులో ఏర్పాటు ఎంతో ఉపయోగకరంగా మారింది.

**మహిళలకు ప్రవేశం:** గతంలో ధర్మరాజుల తిరునాళ్ల సందర్భంగా అగ్నిగుండ ప్రవేశం రోజు మహిళలకు అగ్ని స్నానమాచరింపజేశారు. కొందరు మొక్కులు తీర్చుకోటానికి మరికొందరు సంతానం కోసం అగ్ని స్నానమాచరించే వారని వృద్ధులు చెబుతున్నారు. అయితే మారుతున్న కాలానికి అనుగుణంగా సంప్రదాయాల్లో కూడా మార్పులువచ్చాయి. మహిళలు అన్ని రంగాల్లో రాణిస్తున్నారు. కాబట్టి అగ్నిగుండ ప్రవేశానికి ఎందుకు అనర్హులని భావించి వారికి కూడా ప్రవేశం కల్పించారు. దాంతోఆదివారంమహిళలు విశేషసంఖ్యలో పాల్గొన్నారు.

**ట్రాఫిక్ మళ్లింపు:** ధర్మరాజుల స్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా అర్జున తపస్సు రోజు నుంచి పట్టణంలో జనం చుట్టు ప్రక్కల గ్రామాల నుంచి తండోపతండాలుగా తరలివచ్చారు. దీంతో ట్రాఫిక్ అంతరాయం కల్గకుండా మందు జాగ్రత్త చర్యగా డివైయస్‌పి నరసింహామూర్తి సిఐలు నాగార్జున్‌రెడ్డి, డి.గోపి, తిమ్మయ్య వారి సిబ్బంది ఉదయం నుంచి చెన్నై నుంచి వచ్చే బస్సులను సాయిబాబ మందిరం వద్ద నుంచి ఆస్పత్రి మీదుగా మళ్లించారు. కెవిబిపురం నుంచి వచ్చే బస్సులను కళాశాల వద్దనే నిలిపివేశారు. తిరుపతి వైపు నుంచి వెళ్లే బస్సులను అయ్యలనాడు చెరువు వైపు మళ్లించారు.

**ఎటు చూసినా దుకాణాల సందడే!** పట్టణంలోని బిక్షాలగాలిగోపురం నుంచి ధర్మరాజుల గుడి వరకు సుమారుమూడు కిలో మీటర్ల వరకు పూలదుకాణాలు, వివిధ ఆట వస్తువుల దుకాణాలు, రకరకాల మజిలి దుకాణాలు ఉన్నాయి. అంతేకాక వినోదం కోసం పలు సర్కస్‌లు, రంగుల రట్నాలు రావడంతో ఇదో మేళగా మారింది. భక్తులకు ఎలాంటి అసౌకర్యం కల్గకుండా వివిధ జాగ్రత్తలు తీసుకున్నారు. దుకాణాలు సందడిగా మారాయి.

# తిరుపతి డివిజన్

## పౌర సరఫరాల సేవలను మరింత బలోపేతం చేయండి

పాకాల, జులై 6, ప్రభాతవార్త



పాకాల మండలంలోని చౌక దుకాణాల ద్వారా పేద ప్రజలకు పంపిణీ చేస్తున్న నెలవారి రేషన్ సరఫరాలో బియ్యంతో పాటు కందిపప్పు, గోధుమపిండి, పామాయిల్, రాగులు, పసుపు లాంటి నిత్యవసర వస్తువులను ఇస్తూ మరింత మెరుగైన సేవలను పేద ప్రజలకు చేరువ దిశగా కూటమి ప్రభుత్వం చర్యలు చేపట్టవలసినదిగా పాకాల మండల ప్రజల నుంచి పెద్ద ఎత్తున విజ్ఞప్తులు అందుతున్నాయి. ప్రస్తుతం మూడు నెలలుగా చౌక దుకాణాలలో బియ్యము, చక్కెర తప్ప వేరే వస్తువు లేని పంపిణీ కాకపోవడంతో నిరు పేద ప్రజలు తీవ్ర నిరాశకు గురవుతున్నారు.

## జాతీయనేతల్లో ముఖ్యుడు శ్యామ్‌ప్రసాద్

*తిరుపతి రవాణ, జూలై 6 ప్రభాతవార్త*



జాతీయ నేతల్లో ముఖ్యుడు శ్యాంప్రసాద్ ముఖర్జీఅని ,ఆదివారం ఆయన జయంతి వేడుకలను తిరుపతి జిల్లా బిజెపి సాంస్కృతిక విభాగం జరుపుకుంది. స్థానిక ప్రధానతపాల కార్యాలయం వద్ద ఉన్న కార్యాలయంలో శ్యాంప్రసాద్ చిత్రపటం ఉంచి పుష్పాంజలి ఘటించారు. 1951లో భారతీయ జనసంఘ్ పార్టీ స్థాపించిన ముఖర్జీ ఆధునిక హిందుత్వ, హిందూ జాతీయవాదాన్ని ప్రగాఢంగా విశ్వసించారన్నారు. ఆయన సిద్ధాంతాలే బిజెపి స్థాపనకు మూలకారణమని అన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా సాంస్కృతిక విభాగం అధ్యక్షుడు గుండాల గోపీనాధరెడ్డి,లోకం ప్రభాకర్‌నాయుడు, తొండమనాటి సుబ్రమణ్యంరెడ్డి, విజయభాస్కర్‌రెడ్డి, చంగల్‌రాయలు, సురేష్‌స్వామి, గురునాధనాయుడు తదితరులు పాల్గొన్నారు.

## మంత్రి సత్యకుమార్‌యాదవ్‌కు ఆత్మీయస్వాగతం

తిరుపతి రవాణ,జూలై 6ప్రభాతవార్త



తిరుపతిజిల్లా పర్యటనకు విచ్చేసిన రాష్ట్రమంత్రి సత్యకుమార్‌యాదవ్‌కు ఆదివారం ఉదయం ఆత్మీయ స్వాగతం పలికారు. తిరుపతి రైల్వేస్టేషన్‌లో బిజెపి నాయకులు జిల్లా అధ్యక్షుడు సామంచి శ్రీనివాస్,జిల్లా సాంస్కృతిక విభాగం అధ్యక్షుడు గుండాల గోపీనాధరెడ్డి, కోలా ఆనంద్, రాజశేఖర్‌రెడ్డి, లోకంప్రభాకర్ నాయుడు, తొండమనాటి సుబ్రమణ్యంరెడ్డి పుష్పగుచ్ఛంతో స్వాగతం పలికారు. దుశ్శాలువతో సన్మా నించారు

## జంతువుల జీవనం కోసమే యాంటీ రేబిస్ టీకాలు

సత్యవేడు, జూలై 6 ప్రభాతవార్త:



మానవాళి, జంతువుల ఆరోగ్యకరమైన జీవనం కోసమే యాంటీ రాబిస్ టీకా కార్యక్రమాన్ని ప్రారంభించినట్టు సత్యవేడు మండలం ఇరుగుళం పశు వైద్యాధికారి దయాకర్ తెలిపారు. ప్రపంచ జూనోసిస్ దినోత్సవం పురస్కరించుకుని ఆదివారం సత్యవేడు పశుసంవర్ధకశాఖ అసిస్టెంట్ డైరెక్టర్ ఆస్పత్రి ప్రాంగణంలో పలు పెంపుడు కుక్కలకు ఉచితంగా యాంటీ రేబిస్ టీకాలు వేయడం జరిగింది. ఈ సందర్భంగా డాక్టర్ దయాకర్ మాట్లాడుతూ పశు పక్షాదులతో మానవాళికి ఆది నుంచి సంబంధం ఉందన్నారు. అయితే జంతువుల నుంచి కొన్ని వ్యాధులు సంక్రమించడానికి అవకాశాలు ఉందన్నారు. ఈ నేపథ్యంలోని పిచ్చి కుక్క మనిషిని కరిచినట్లయితే ప్రమాదకరమైన రేబిస్ వ్యాధి వస్తుందన్నారు. ఈ క్రమంలో కుక్కలకు యాంటీ రేబిస్ టీకాలు వేయడానికి 500 డోసులు అందుబాటులో ఉందన్నారు. అంతకు ముందు డాక్టర్ 13 పెంపుడు కుక్కలకు ఉచితంగా యాంటీ రేబిస్ టీకాలు వేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో వెటర్నరీ సిబ్బంది సుందరం, విల్.బి.రాజు తదితరులు పాల్గొన్నారు.

## యస్వీయూ జాబ్ మేళాలో 24 మంది ఎంపిక.

తిరుపతి విద్య జూలై 6 ప్రభాత వార్త



శ్రీవేంకటేశ్వరవిశ్వవిద్యాలయంలోని స్టూడెంట్స్ వెల్ఫేర్ అండ్ కల్చరల్ అఫైర్స్ విభాగం ఆధ్వర్యంలో ఆదివారం ఎం.ఆర్.ఎఫ్.సంస్థ ఉద్యోగ మేళా నిర్వహించింది.యస్వీయూ ఉప కులపతి ఆచార్య అప్పారావు, రిజిస్ట్రార్ ఆచార్య భూపతి నాయుడు, డైరెక్టర్ ఆచార్య మురళి ధర్, డాక్టర్ పత్తిపాటి వివేక్ జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు.యస్వీయూలో నిర్వహించిన జాబ్ మేళాలో 53 మంది నిరుద్యోగ అబ్బాయిలు పాల్గొన్నారు.కాగా 24 మందిని ఇంటర్వ్యూ ద్వారా ఎంపిక చేశారు. వీరికి త్వరలో నియామక పత్రాలు అందజేస్తారని విశ్వవిద్యాలయ అధికారులు అన్నారు.

## తహసునిసా బేగం ఆధ్వర్యంలో రీజనల్ క్లబ్బులతో సమావేశం .



***తిరుపతి విద్య, జూలై 6 ప్రభాత వార్త*** ఇంపాక్ట్ ఇంటర్నేషనల్ రీజనల్ ప్రెసిడెంట్ ఆదివారం క్లబ్బులు రీజన్లో ఉండే క్లబ్బులు ప్రెసిడెంట్లు, ట్రైనర్స్ మెంబర్స్ తో గెట్ టుగెదర్ కార్యక్రమము జరిగింది.ఈ గెట్ టుగెదర్ కార్యక్రమము శిల్పారామం ప్రాంగణంలో చేసుకోవడం జరిగింది.కార్యక్రమానికి 50 మంది ఇంపాక్ట్ హాజరైనారు.రీజనల్ ప్రెసిడెంట్ తహస్సుని సా బేగం ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. కార్యక్రమానికి నేషనల్ అడ్వైజరీ బోర్డ్ మెంబర్ డాక్టర్ శ్రీధర్ విఠలం హాజరై ఈ కార్యక్రమంలో టీం వర్క్ గురించి సభ్యులకి ట్రైనింగ్ ఇచ్చారు. రీజనల్ ప్రెసిడెంట్ హహ సునీత బేగం లీడర్షిప్ యొక్క క్వాలిటీ లక్షణాల మీద సభ్యులనికి ఇంపాక్ట్ ఇంటర్నేషనల్ నారీ సెల్ తరఫు నుండి సర్వీస్ ఇంపాక్ట్ సర్వీస్ తరపు నుండి అలాగే బిజినెస్ ఇంపాక్ట్ బిజినెస్ అండ్ ఇంపాక్ట్ ట్రైనింగ్ గురించి సభ్యులందరికీ,వివరించడం జరిగింది.ఈ విభాగాలలో ప్రత్యేకమైన ప్రణాళిక తోటి ఎలా పనిచేయాలి అని ప్రెసిడెంట్ లోని క్లబ్బులకి, క్లబ్బులోని లీడర్స్ కి ప్రణాళిక చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఝాన్సీ, లత,జయశంకర్,మునీంద్ర,ముఖేష్,విజయ్, కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వం పేద విద్యార్థులకు పెద్దపీట

.రేణిగుంట జూలై 6 ప్రభాతవార్త



ఎన్డీఏ కూటమి ప్రభుత్వం పేద విద్యార్థుల చదువుల కోసం అన్ని వసతులు కల్పిస్తూ పెద్దపేట వేస్తుందని బిజెపి యువ నాయకులు వెంకటాద్రి యాదవ్ అన్నారు. రేణిగుంట బీసీ హాస్టల్ ను ఆయన ఆది వారం సెలవు దినం కావడంతో ఆకస్మికంగా సందర్శించారు. విద్యార్థులతో మమేకమై అనేక విషయాలు తెలుసుకున్నారు. హాస్టల్లో వసతులు నుండి భోజన విధానాల వరకు ఆరా తీశారు. రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థులకు చదువుల నిమిత్తం వారి తల్లిదండ్రుల ఖాతాల్లో 13 వేల రూపాయల ఆర్థిక సహాయం అందిస్తుందన్నారు. భవిష్యత్తునందు ప్రభుత్వ హాస్టల్లో ఉంటూ చదువుకుంటున్న విద్యార్థులకు కాస్మోటిక్ చార్జీలు, నక్షత్ర భోజనం అందించడం జరుగుతుందన్నారు. విద్యార్థులకు చదువు కోసం భవిష్యత్తులో డిజిటల్ విద్య కూడా ఏర్పాటు చేస్తుందన్నారు.

## ద్రౌపదమ్మ పుర ఉత్సవం

శ్రీకాళహస్తి, జూలై 6 ప్రభాతవార్త



శ్రీకాళహస్తిలో జరుగుతున్న ధర్మరాజుల స్వామి బ్రహ్మోత్సవాలు సందర్భంగా ఆదివారం ఉదయం ఆలయ ఆవరణలో దుర్యోధన,దుశ్శాసన వధ తరువాత ద్రౌపదీ అమ్మవారి సిగ ముడి వేసిన తరువాత పట్టణంలో భీమసమేత ద్రౌపదమ్మ పట్టణంలో కన్నుల పండువగా ఊరేగించారు. పోతురాజు ముందు వెళుతుండగా గ్రామోత్సవం ఎంతో ఘనంగా నిర్వహించారు. ఊరేగింపుతో పాటు ఉభయదారులు పి.సుధీర్ బాబు తరపున బంధువులు హాజరయ్యారు.ఊరేగింపుతో పాటు ఉత్సవాల ఇన్‌చార్జి లక్ష్మయ్య, దుర్గాప్రసాద్,దఫేదార్ దామోదరం సిబ్బంది తదితరులుపాతవరదయ్యపాళెం రోడ్డు,జయరామారావు వీధి, జబారువీధి, తేరువీధి, నెహ్రూవీధి,నగరి వీధుల మీదుగా ఉత్సవం సాగింది. పట్టణ వాసులు స్వా మి అమ్మవార్లను దర్శించుకున్నారు. ఉత్సవాల్లో భక్తులు పసుపు పచ్చ పంచెలు,టవల్స్ ధరించి కనబ డ్డారు.

***ట్యాంకర్లు ఏర్పాటు:*** శ్రీకాళహస్తిలో ధర్మరాజుల స్వామి ఉత్సవాల సందర్భంగా ఉత్సవాల్లో ప్రధాన ఉత్సవం అయిన చివరి రోజు అగ్నిగుండ ప్రవేశంకు ఏడు స్నానాలు ఆచరించటం ఆనవాయితి. అయితే ఇటీవల కాలంలో స్వర్ణముఖి నదిలో నీరు కరువైంది. కొన్ని సంవత్సరాల పాటు వైష్ణవ కోనేరులో ఏర్పాట్లు చేశారు. ఈ ఏడాది అక్కడ కూడా నీళ్ళు లేకపోవటంతో దేవస్థానం టాంకర్లను ఏర్పాటు చేసి భక్తులకు ఇబ్బంది లేకుండా చర్యలు తీసుకున్నారు.

## వాకర్స్ హెల్త్ క్లబ్‌చే ఉచిత వైద్య శిబిరం



గూడూరు, జూలై 6 ప్రభాతవార్త : అల్లూరు ఆదిశేషారెడ్డి ప్రభుత్వ స్టేడియంలో వాకర్స్ హెల్త్ క్లబ్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరాన్ని ముఖ్య అతిథిగా విచ్చేసిన గూడూరు శాసనసభ్యులు డాక్టర్ పాశిం సునీల్ కుమార్ ప్రారంభించడం జరిగింది. ఆయన మాట్లాడుతూ వాకర్స్ కొరకు ఈ ఉచిత వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేసినందుకు వాకర్స్ అసోసియేషన్ సభ్యులందరికి అభినందనలు తెలిపారు. డాక్టర్లు ఈ వైద్య శిబిరంలో పాల్గొని వాకర్స్ అందరికీ ఆరోగ్యం కొరకు తగిన జాగ్రత్తలు తెలియజేసినందుకు డాక్టర్లందరిని అభినందిస్తున్నాను అని చెప్పారు. ఈ కార్యక్రమంలో నారా గోపాల్, డాక్టర్ కీర్తి, డాక్టర్ త్రివిక్రమ్, డాక్టర్ లక్ష్మీనారాయణ, డాక్టర్ నాగరాజు, వేగూరు రాజేంద్రప్రసాద్, వసంత్, శర్మ, విజయ్, కాలేషా, సురేష్, వేమా వెంకటేశ్వర్లు, కె.వి. హాస్పిటల్ వైద్య సిబ్బంది, వాకర్స్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# గూడూరు డివిజన్

## సామూహిక సత్యనారాయణ వ్రతం



గూడూరు, జూలై 6 ప్రభాతవార్త: రెండో పట్టణ పరిధిలోని ఆంధ్రప్రదేశ్ బ్రాహ్మణ సేవా సంఘ సమాఖ్య కార్యాలయంలో తొలి ఏకాదశి సందర్భంగా సామూహిక శ్రీ సత్యనారాయణ స్వామి వ్రతాన్ని వైభవంగా నిర్వహించారు. ప్రముఖ ఆధ్యాత్మిక ఉపన్యాసకులు శిరోమణి శర్మ వ్రతాన్ని జరిపించి వ్రత విశిష్టతను తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సమాఖ్య అధ్యక్షులు అనిమెళ్ళ శివకుమార్, ప్రముఖ వైద్యులు డాక్టర్ జనార్దన్ రెడ్డి, రోహిణి దంపతులు, సంఘ సభ్యులు పలువురు బ్రాహ్మణులు పాల్గొన్నారు.

## ఇన్‌ఫిల్ ఇండియా కార్మికులకు జీతాలు చెల్లించండి




సూళ్లూరుపేట, జూలై 6 ప్రభాతవార్త: తడ మండలం మాంబట్టు సెజ్‌లోని ఇన్‌ఫిల్ (సాక్స్ కంపెనీ) ఉద్యోగులకు తక్షణమే జీతాలు చెల్లించాలని సిఐటియు నాయకులు ఆదివారం డిమాండ్ చేశారు. కంపెనీ వారు కార్మికులకు వేతనాలు ఇవ్వకుండా ఇబ్బందులకు గురిచేస్తున్నా రన్నారు. మే నెల జీతం ఇంతవరకు ఇవ్వలేదన్నారు. గత మూడు నాలుగు నెలలుగా కార్మికుల దగ్గర నుంచి వసూలు చేసిన పిఎఫ్ కూడా జమ చేయలేదని చెప్పారు. ఈ విషయమై కార్మికులు సిఐటియు దృష్టికి తీసుకురావడంతో, సీఐటీయు నాయకులు కంపెనీ హెచ్ఆర్ మేనేజర్‌తో సంప్రదించి వారికి వినతిపత్రం అందజేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కె.లక్ష్మయ్య, శామ్యూల్, సాంబశివయ్య, సుధాకర్, మునిరాజా తదితరులు పాల్గొన్నారు.

## పేదల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం : ఎమ్మెల్యే



బాలాయపల్లి, జూలై 6 ప్రభాతవార్త: పేదల సంక్షేమం ప్రభుత్వ లక్ష్యమని ఎమ్మెల్యే కురుగొండ్ల రామకృష్ణ తెలిపారు. మండలం కడగుంటలో సుపరిపాలనకు తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా వెంకటగిరి ఎమ్మెల్యే కురుగొండ్ల రామకృష్ణ పాల్గొని ఇంటింటికి వెళ్లి కరపత్రాలు పంపిణీ చేశారు. కూటమి ప్రభుత్వంలో ప్రజలకు ఇచ్చిన హామీలలో సూపర్ సిక్స్ హామీలను తమ ప్రభుత్వం శరవేగంగా ఒక్కొక్కటిగా అమలు చేస్తు ముందుకు సాగుతుందని అన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు కార్య దక్షత, అపార అనుభవంతో రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో ముందుకు నడిపిస్తున్నారని అన్నారు. మాజీ సీఎం జగన్ తీసుకొచ్చిన ప్రజల ఆస్తులు కాజేసే ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్‌ను అధికారంలోకి రాగానే రద్దుచేసి ప్రజల ఆస్తులకు భద్రత కల్పించామని విమర్శించారు. ఐటీ, విద్య శాఖ మంత్రి నారా లోకేష్ లను బావి తరాలకొరకు ముఖ్యమంత్రిగా చేసుకోవాలని కోరారు. ఎమ్మెల్యే కురుగొండ్ల రామకృష్ణ కడగుంట లో సుపరిపాలనకు తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా పర్యటించారు. సిమెంట్ రోడ్లు, సైడు కాలువలు ఇంకా ప్రజలకు అవసరమైన మౌలిక వసతులు కల్పిస్తున్నామన్నారు. పలు సమస్యలు గ్రామస్థులు ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు. సమస్యలు పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డిసిఎంఎస్ చైర్మన్ గంగోటి నాగేశ్వర రావు, వెంకటగిరి నియోజక వర్గ పరిశీలకులు జెన్నీ రమణయ్య, టిడిపి నేతలు మండలపార్టీ అధ్యక్షులు రావి మస్తాన్ నాయుడు, క్లస్టర్ ఇంచార్జి రావి సత్యం నాయుడు, టిడిపి నేతలు జడపల్లి కోటేశ్వర గౌడ్, బిల్లు సిసింద్రీ యాదవ్, చిత్తూరు పద్మనాభయ్య, ఈశ్వరయ్య, సిసి నాయుడు, నల్లబోతుల మురళి, దాసరి కోటి, మురళి, మల్లెమాల గోపికృష్ణ రెడ్డి, తాళ్లూరు ప్రసాద్ నాయుడు తదితరులు పాల్గొన్నారు.

## సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయండి



గూడూరు, జూలై 6 ప్రభాతవార్త: కేంద్ర ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలను ప్రతిఘటిస్తూ ఈనెల 9వ తేదీన జరిగే దేశ వ్యాప్త సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలని కోరుతూ గూడూరు పట్టణంలో ఏ. ఐ.టి.యు.సి, ఐ.ఎఫ్.టి.యూ ఆధ్వర్యంలో బైక్ ర్యాలీ చేపట్టారు. ఈ సందర్భంగా గూడూరు పట్టణంలోని సీపీఐ కార్యాలయం నుండి రైల్వే స్టేషన్, టవర్ క్లాక్ కూడలి, రాజ వీధి, గాంధీ బొమ్మ, ఆర్టీసీ వద్ద మీదుగా బైక్ ర్యాలీ సాగింది. అనంతరం ఐఎఫ్‌టియు జిల్లా గౌరవ అధ్యక్షులు డి.పి.పోలయ్య మాట్లాడుతూ స్కీమ్ వర్కర్స్‌ని ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని డిమాండ్ చేశారు. అనంతరం ఏఐటియుసి నియోజకవర్గ కార్యదర్శి నారాయణ, ఆంధ్ర ప్రదేశ్ రైతు సంఘం జిల్లా నాయకులు సి.వి.ఆర్ కుమార్ మాట్లాడుతూ రైతాంగానికి కనీస మద్దతు ధరను ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నియోజక వర్గ కార్యదర్శి శశి కుమార్, ఏఐటియూసి నియోజకవర్గ కార్యదర్శి నారాయణ, ఆంధ్ర ప్రదేశ్ రైతు సంఘం జిల్లా నాయకులు సి.వి.ఆర్ కుమార్, సునీల్, రిజ్వాన్, దీపు, యాకోబు, ఐ.ఎఫ్.టి.యూ జిల్లా నాయకులు చెంగల్ రావు, తదితరులు పాల్గొన్నారు.

## ముఖర్జీ ఆశయాలు దేశానికి స్ఫూర్తిదాయకం



గూడూరు, జూలై 6 ప్రభాతవార్త : డాక్టర్ శ్యాం ప్రసాద్ ముఖర్జీ ఆశయాలు భారతీయ ప్రజలకు స్ఫూర్తి దాయకమని గూడూరు అర్బన్ మండలం బిజెపి అధ్యక్షులు కె.దయాకర్ పేర్కొన్నారు. ఆదివారం గూడూరు నియోజకవర్గం గూడూరు నగర బిజెపి కార్యాలయం నందు గూడూరు అర్బన్ మండలం బిజెపి అధ్యక్షులు అధ్యక్షులు కె దయాకర్ ఆధ్వర్యంలో ఘనంగా శ్యాంప్రసాద్ ముఖర్జీ జయంతి వేడుకలను బిజెపి నాయకులతో కలిసి ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నగర బిజెపి నాయకులు గుంజి శ్రీనివాస్ రావు, ఐ సురేష్ బాబు, కో కన్వీనర్ కే నరేంద్ర, గుమ్మడి శ్రీనివాస్, సిహెచ్ శివ, సిహెచ్ నిరంజన్, జి సాయి, బిజెపి కార్యకర్తలు పాల్గొన్నారు.

## విద్యార్థులకు వరం...తల్లికి వందనం పథకం : ఎమ్మెల్యే



వెంకటగిరి, జూలై 6 ప్రభాతవార్త : తల్లికి వందనం పథకం పేద విద్యార్థులకు వరం లాంటిదని ఎమ్మెల్యే కురుగొండ్ల రామకృష్ణ తెలిపారు. వెంకటగిరి పట్టణం 20వ వార్డు అరవ పాలెంలో ఎమ్మెల్యే సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమాన్ని నిర్వహించారు. తల్లికి వందనం పథకం పేద విద్యార్థులకు వరం లాంటిదని ఎమ్మెల్యే కురుగొండ్ల రామకృష్ణ తెలిపారు. ఎంతమంది పిల్లలు ఉన్నా తల్లికి వందనం నగదు తల్లుల ఖాతాలో జమ చేశారని తెలిపారు. అరవపాలెంలో నలుగురు పిల్లలు ఉన్న కుటుంబాలతో ఎమ్మెల్యే మాట్లాడి పిల్లలతో కలిసి ఫోటో తీసుకున్నారు. ఆరవపాలెంలో స్థానికులు చెప్పిన సమస్యలను త్వరితగతిన పరిష్కరిస్తామని తెలిపారు. పాఠశాల ఎత్తివేయడం వల్ల ఇబ్బంది పడుతున్నట్లు స్థానికులు ఎమ్మెల్యే దృష్టికి తీసుకొచ్చారు. ఈ కార్యక్రమంలో డీసీఎంఎస్ చైర్మన్ గంగోటి నాగేశ్వరరావు, కమిషనర్ వెంకటరామిరెడ్డి, మాజీ ఏఎంసీ చైర్మన్ రాజేశ్వరరావు, పద్మశాలి కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ గంగాధర్, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ రాజేశ్వరరావు, నాయకులు శ్రీనివాసులు, నరసింహులు, రవి, ఆర్ శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

## అభివృద్ధే చంద్రబాబు లక్ష్యం

**- మండల టిడిపి అధ్యక్షుడు భాస్కర్‌రెడ్డి**



కోట, జులై 6 ప్రభాతవార్త : మండలం విద్యానగర్‌లో ఆదివారం సుపరిపాలన దినోత్సవాన్ని మండల టిడిపి అధ్యక్షుడు పలగాటి భాస్కర్‌రెడ్డి ప్రారంభించారు. ఎమ్మెల్యే పాశిం సునీల్‌కుమార్ ఆదేశాల మేరకు చెందోడు గ్రామ టిడిపి అధ్యక్షుడు వాకా విజయభాస్కర్‌రెడ్డి ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. టిడిపి అధ్యక్షుడు పలగాటి భాస్కర్‌రెడ్డి మాట్లాడుతూ తొలి ఏడాదిలో చేపట్టిన సంక్షేమ పథకాలను వివరించారు. ఎన్నికల సందర్భంగా ఇచ్చిన హామీలలో భాగంగా రికార్డు స్థాయిలో తల్లికి వందనం నిధులను తల్లుల ఖాతాల్లో జమ చేశారని తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి సీనియర్ నాయకుడు పలగాటి జితేంద్రరెడ్డి, చెందోడు మాజీ ఎంపిటిసి బాలసుబ్రహ్మణ్యం, కోట శ్రీనివాసులు, చల్లా శ్రీనివాసులు, ఎం.వెంకటేశ్వర్లు, తురకా భాస్కర్, ముమ్మడి వెంకటకృష్ణయ్య, చల్లా పుట్టయ్య, కాకి కోటేశ్వరరావు, బల్లి రమేష్‌లు పాల్గొన్నారు.

## టౌన్ క్లబ్ సేవలు చిరస్మరణీయం



గూడూరు, జూలై 6 ప్రభాతవార్త:గూడూరులోని గవర్నమెంట్ హాస్పిటల్‌లోని డెలివరీ వార్డు నందు లయన్స్ క్లబ్ ఆఫ్ గూడూరు వైజేపి, టౌన్ క్లబ్ సేవ కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా తల్లి పిల్లలకు పౌష్టిక ఆహారం, దుస్తులును గోరంట్ల రాంబాబు సుజిత, కుమారుడు గోరంట్ల ఆర్య వర్ధన్ పుట్టినరోజు సందర్భంగా పంపిణీ చేసామన్నారు. ఈ కార్యక్రమానికి వైస్ డిస్ట్రిక్ట్ గవర్నర్ ఎంజెఎఫ్ లయన్. ఆర్వి రావు, వైజేపీ క్లబ్ సెక్రటరీ లయన్ డా. వి. మురళి కృష్ణ (సాయి లేబరేటరీ), ట్రెజరర్ లయన్ ఎం. గోపినాథ్ రెడ్డి, టౌన్ క్లబ్ ప్రెసిడెంట్ లయన్ ఎం. శ్రీనివాస్ యాదవ్, ట్రెజరర్ పి.ప్రసాద్, క్లబ్ సభ్యులు పాస్ట్ జోన్ చైర్మన్ ఎంజెఎఫ్ లయన్ సి.మురళి నాయుడు, ఇమ్మీడియేట్ పాస్ట్ ప్రెసిడెంట్ లయన్ పివి.మనోజ్ కుమార్,పాస్ట్ ప్రెసిడెంట్ లయన్ ఎస్ఎల్ఎన్ స్వామి, పాస్ట్ ప్రెసిడెంట్ లయన్ ఎం మురళి రాజు, లయన్ పి. రాజేంద్ర,లయన్ పి. ప్రభాకర్, లయన్ బి.హరి కృష్ణ,లయన్ ఎం.మణి, లయన్ కె.ప్రభాకర్ రాజు, లయన్ బి.శివ,లయన్ లేడీ ఆర్. ప్రభావతి, లయన్ లేడి బి.వాణి, లయన్ లేడీ ఐ.కావేరిలు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేసారు.

## కార్డెన్ అండ్ సెర్చ్‌లో 16 వాహనాలు సిజ్ : సిఐ



వెంకటగిరి, జూలై 6 ప్రభాతవార్త : స్థానిక ఎన్టీఆర్ కాలనీలో నిర్వహించిన కార్డునేంట్ సెర్చ్ లో 16 ద్విచక్ర వాహనాలను సీజ్ చేసినట్లు సిఐ ఏవి రమణ తెలిపారు. పత్రాలు లేని వాహనాలలో సీస్ చెప్పారు. కొత్త వ్యక్తులు ఎవరైనా వచ్చి ఉన్నారా అనే కోణంలో కూడా సెర్చ్ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. తరచూ కార్డెన్ అండ్ సర్చ్ నిర్వహిస్తామని తెలిపారు. సర్కిల్ పరిధిలోని సిబ్బంది మొత్తాన్ని రప్పించి గృహాలను తనిఖీ చేశామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ ఏడుకొండలు సిబ్బంది పాల్గొన్నారు.

## ఘనంగా తొలి ఏకాదశి వేడుకలు



సూళ్లూరుపేట, జులై 6 ప్రభాతవార్త: తొలి ఏకాదశి పర్వదిన వేడుకలు ఆదివారం ఘనంగా నిర్వహించారు. పట్టణంలోని వైష్ణవ ఆలయాల్లో స్వామివారికి ప్రత్యేక పూజలు చేశారు. అలంకారాలు చేసి అభిషేకాలు, ప్రసాదాలు పంపిణీ చేశారు. శ్రీ మద్వేంకట రామమూర్తి దేవస్థానం, శ్రీ ప్రసన్న వేంకటేశ్వరస్వామి దేవస్థానం, బాలాంజనేయస్వామి దేవస్థానం, శ్రీరామ మందిరంలో స్వామివారికి ప్రత్యేక అలంకారాలతో పాటు పూజలు నిర్వహించారు. భక్తులు పెద్దసంఖ్యలో హాజరై స్వామివార్లను దర్శించుకున్నారు.

## అడుగుకో మడుగు.. పట్టించుకోని అధికారులు

కోట, జూలై 6 ప్రభాతవార్త: మండలం విద్యానగర్ నుంచి చిట్టమూరు మండలం గున్నపాడు వరకు ఆర్అండ్‌బి రహదారి అత్యంత దయనీయంగా మారింది. గత ప్రభుత్వ హయాంలో ఈ రోడ్డును గాలికి వదిలేయడంతో ఐదు కిలోమీటర్ల పరిధిలో 100 గుంతలు ఏర్పడి నరకాన్ని తలపిస్తోంది. ద్విచక్ర వాహనాలపై ప్రయాణం కష్టంగా మారింది. ఉయ్యాల–జంపాల మాదిరి ప్రయాణం గుర్తుకొస్తుంది. విద్యానగర్ నుంచి గున్నపాడు వరకు ప్రయాణం చేయాలంటేనే బయం వేస్తోందని ప్రయాణికులు ఆవేదన వ్యక్తం చేశారు. కూటమి సర్కార్ అధికారంలోకి వచ్చిన వెంటనే రోడ్లుపై దృష్టి సారించింది. అయితే ఈరోడ్డు పై పడిన గుంతలు పూడ్చటంలో ఆటు అధికారులు ఎందుకు జాప్యం చేస్తున్నారో ప్రజలకు అర్థం కావడం లేదు, ఆర్అండ్‌బి అధికారులు కనీసం గుంతలైన పూడ్చలని ప్రయాణికులు కోరుతున్నారు. రోజు కోట నుంచి నాయుడుపేటకు బస్సుల్లో వందలాది మంది ప్రయాణం చేస్తున్నారు. ఈ రహదారిపై అన్ని శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు వెళుతున్నా ఏ మాత్రం పట్టించుకోవడం లేదని ప్రజలు ఆరోపిస్తున్నారు. ఈ రహదారికి తాత్కాలిక మరమ్మతులైనా చేయాలని ప్రజలు కోరుతున్నారు.

## పశువైద్యశాలలో జూనోసిస్ డే



గూడూరు, జూలై 6 ప్రభాతవార్త : పట్టణంలోని ప్రాంతీయ పశువైద్యశాలలో పాడిరైతులు, పెంపుడు కుక్కల, పిల్లల యజమానులకు జంతువుల నుండి పశువులకు, మనుషుల నుండి జంతువులకు సంక్రమించు వ్యాధులను జూనోటిక్ వ్యాధులు అంటారని ప్రాంతీయ పశువైద్యశాల సహాయ సంచాలకులు సురేష్ పేర్కొన్నారు. పారసైట్ల వలన వచ్చే వ్యాధులు అమీబియాసిస్, ఆస్కారియాసిస్, స్కేబీస్ వ్యాదులపై అవగాహన కల్పించారు. ప్రాంతీయ పశువైద్యశాల సహాయ సంచాలకులు సురేష్ సూచించిన సూచనల మేరకు టీకాలు వేయించాలని తెలిపారు.

## దళిత నాయకుడు కేసుపై డిఎస్పి విచారణ



పెళ్లకూరు, జూలై6 ప్రభాతవార్త : మండలంలోని పునబాక (రైస్ మిల్) గ్రామంలోని గిరిజన కాలనీకి చెందిన అమాస దుర్గ పురుగుల మందు తాగి మరణించిన విషయం తెలిసిందే. విషయంలో శుక్రవారం నాడు మృతురాలి బంధువులు పెళ్లకూరు పోలీస్ స్టేషన్ ఎదుట నిరసన కార్యక్రమం చేయడం జరిగింది. ఈ విషయంలో అమాయకులైన గిరిజనులకు అండగా న్యాయం కోసం పెళ్లకూరు పోలీస్ స్టేషన్‌కు చేరుకున్న దళిత నాయకుడు యాగాని బెన్నీ ను ఆ సమయంలో అక్కడే ఉన్న దుర్గ మృతికి కారణమైన వారి బంధువులకు సంబంధించిన వ్యక్తులు కులం పేరుతో దూషిస్తూ కొట్టారని యాగాని బెన్నీ సీఐ సంగమేశ్వర రావుకు ఫిర్యాదు చేశాడు. దీనిపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. దీనిలో భాగంగా శనివారం నాడు నాయుడుపేట డిఎస్పి చెంచుబాబు పెళ్లకూరు పోలీస్ స్టేషన్ చేరుకుని విచారణ చేపట్టారు.

## పీర్ల పండగ సందర్భంగా అగ్నిగుండ మహోత్సవం

వెంకటగిరి, జూలై 6 ప్రభాతవార్త : పట్టణంలోని బజార్ వీధిలోని పెద్ద పీర్ల చావిడి వద్ద ఘనంగా అగ్నిగుండ మహోత్సవం జరిగింది. పిర్లను యువత కేరింతల మధ్య ఊరేగించారు. వెంకటగిరి పిర్ల అగ్నిగుండం. యువత పిర్లను ఎత్తుకొని అగ్ని గుండం ప్రవేశం చేశారు. యువత పీర్లను చేత పట్టుకుని భక్తిశ్రద్ధలతో అగ్నిగుండ ప్రవేశం చేశారు.

## ద్రౌపదీ తిరునాళ్ళల్లో భక్తి పారవశ్యంలో జనం



శ్రీకాళహస్తి, జూలై 6 ప్రభాతవార్త: శ్రీకాళహస్తీశ్వరాలయానికి అనుబంధంగా ద్రౌపదీ సమేత ధర్మరాజుల స్వామి ఆలయంలో జరుగుతున్న బ్రహ్మోత్సవాల్లో ఆదివారం దుర్యోధన, దుశ్శాసన వధ కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. ఉదయం నుంచి ఆలయ ఆవరణలో వేలాది మంది భక్తులు హాజరయ్యారు. అలంకార మండపంలో ద్రౌపదమ్మను కురులు విరబోసుకొని ఉన్నట్లు చక్కగా ఆలయ అర్చకులు పురుషోత్తం ముస్తాబు చేసారు. ఆలయ డెప్యూటి ఇఒ ఎన్ ఆర్ కృష్ణారెడ్డి, ఎఇఒ హేమామాలిని వారి సహచరులు పూజలు జరిపి వేదిక స్థలానికి తీసుకొచ్చారు. ఈ సందర్భంగా భారతంలోని దుర్యోధన, దుశ్శాసనల మట్టి బొమ్మలను తయారు చేసారు. దుర్యోధనుని వధించిన తరువాత ద్రౌపదమ్మ సిగ ముడి వేయటం జరిగింది. ఆదివారం భారతంలో దుర్యోధన దుశ్శాసన వధ ఘట్టాలు



రాగా ద్రౌపదీ అమ్మవారిని చక్కగా ముస్తాబు చేసి సిగ విరబోసుకొని అలంకరించారు. ఏర్పాట్లను ఆలయ నిర్వాహకులు, ఉత్సవాల పర్యవేక్షకులు, ఇఇ మురళీధర్‌రెడ్డి ఇన్‌చార్జి లక్ష్మయ్య, రవి, వారి సిబ్బంది పర్యవేక్షించారు.

## పోలీస్ స్టేషన్ వద్ద ఆత్మహత్యాయత్నం!

రేణిగుంట జూలై 6 ప్రభాతవార్త : రేణిగుంట అర్బన్ పోలీస్ స్టేషన్ వద్ద గణేష్ అనే ఆటో డ్రైవర్ ఆదివారం శరీరంపై పెట్రోల్ పోసుకొని ఆత్మహత్యాయత్నానికి పాల్పడం సంచలనానికి గురిచేసింది... వెంటనే పోలీసులు అడ్డుకొని అతని ప్రాణాలను కాపాడారు. పోలీసుల కథనం మేరకు.. గణేష్ (30)అనే ఆటో డ్రైవర్ రేణిగుంట మండలం కృష్ణాపురం గ్రామంలో చిన్నచిన్న చిట్టిల వ్యాపారాలు చేస్తాడు. అదే గ్రామానికి చెందిన షణ్ముగం అనే వ్యక్తి అతని వద్ద చిట్టి కట్టాడు. చిట్టి డబ్బులు ఇవ్వాల్సి ందిగా అడగడంతో గణేష్ ఆత్మహత్య చేసుకుంటానని బెదిరించాడు. దీంతో భయపడిన షణ్ముగం పోలీసులకు ఫిర్యాదు చేశాడు. గణేష్ ని పిలిపించి కౌన్సిలింగ్ ఇవ్వాలన్న ఉద్దేశంతో పోలీస్ స్టేషన్కు పిలిపించారు. అతనితోపాటు భార్య లక్ష్మి, మామ వెంకటముని వచ్చారు. పోలీస్ స్టేషన్ కు వస్తూ గణేష్ తనతో పాటు ఒక సీసాలో పెట్రోల్ తీసుకున్నాడు. పె పోలీస్ స్టేషన్ వద్ద పెట్రోల్ తనపై పోసుకొని ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డాడు. వెంటనే పోలీసులు అతని ప్రయత్నాన్ని అడ్డుకున్నారు. చిట్టి డబ్బులు ఇవ్వమని ఒత్తిడి చేయడం వల్ల మానసిక వేదనకు గురై ఆత్మహత్యకు పాల్పడినట్లు తెలిపాడు. అర్బన్ సీఐ జయచంద్ర అతనికి కౌన్సిలింగ్ ఇస్తూ ఆత్మహత్య చేసుకోవడం సరైన పద్ధతి కాదని చట్టబద్ధమైన పద్ధతుల్లో సమస్యను పరిష్కరించడానికి సహకరిస్తామని హామీ ఇచ్చారు. గణేష్ ను అతని భార్య, మామకు అప్పగించి ఇంటికి పంపారు. జరిగిన సంఘటనపై ప్రాథమిక విచారణ చేపట్టి తదుపరి చర్యలను చట్టప్రకారం తీసుకుంటామని సిఐ జయచంద్ర అన్నారు.

## కూటమి ఏడాది పాలనపై ప్రజల్లో సంతృప్తి..ఎమ్మెల్యే



గంగవరం, జూలై 6 ప్రభాతవార్త : కూటమి ప్రభుత్వం రాష్ట్రంలో సంక్షేమం, అభివృద్ధికే తొలి ప్రాధాన్యత కల్పిస్తుందని, అభివృద్ధి చేసి ప్రజలకు సంక్షేమ పథకాలను అందిస్తున్నారని మాజీ మంత్రి, పలమనేరు ఎమ్మెల్యే అమరనాథరెడ్డి అన్నారు. ఆదివారం మండలంలోని మామడుగు గ్రామంలో మండలాధ్యక్షుడు సోమశేఖర్‌గౌడు, ప్రధాన కార్యదర్శి నూతన కాల్వ ప్రతాప్‌కుమార్‌రెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సుపరి పాలనలో తొలిఅడుగు కార్యక్రమంలో ఎమ్మెల్యే అమరనాథరెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఇంటింటికీ వెళ్ళి ఏడాది కాలంలో కూటమి ప్రభుత్వం చేసిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను వివరించారు. అలాగే ప్రభుత్వ పనితీరుపై ప్రజాస్పందనను అడిగి తెలుసుకున్నారు. స్థానికంగా ఉన్న ప్రజా సమస్యలను కూడా అడిగి తెలుసుకుని పరిష్కారానికి అక్కడికక్కడే అధికారులకు ఆదేశాలిచ్చారు. ముందుగా తొలిఅడుగు కార్యక్రమానికి హాజరైన ఎమ్మెల్యే అమరనాథరెడ్డికి గ్రామస్తులు పూల వర్షం కురిపించారు. ఈ కార్యక్రమంలో నాయకులు వెంకటేష్‌నాయుడు, మండల ఎస్సీ సెల్ అధ్యక్షుడు రవి, శివప్రసాద్, బాలాజీ, జయసింహ, భాస్కర్‌రెడ్డి, సర్పంచ్ రామ్మోహన్ నాయుడు, రాము, కె.చిన్నబ్బ, హరి, వసరాయగౌడు, జయంతప్ప, మునికుమార్, వసంత్‌గౌడు, బాలక్రిష్ణరెడ్డి, బాలక్రిష్ణ తదితరులు పాల్గొన్నారు.

## ఆటోను ఢీకొన్న ట్రాక్టర్...ముగ్గురికి తీవ్రగాయాలు



తవణంపల్లె, జూలై 6 ప్రభాతవార్త: ప్యాసింజర్ ఆటోను ట్రాక్టర్ ఢీకొనడంతో ముగ్గురికి తీవ్రగాయాలైన సంఘటన మండలంలోని అరగొండ– గాజులపల్లె రహదారి కన్నికలమ్మ గుడివద్ద ఆదివారం ఉదయం చోటు చేసుకుంది. స్థానిక పోలీసుల కథనం మేరకు వివరాలిలావున్నాయి. మండలంలోని దిగువ మాధవరం(ఎం.బోయపల్లె)కు చెందిన దయాకర్‌రెడ్డి, దిలీప్‌లు టమోటా లను ప్యాసింజర్ ఆటోలో చిత్తూరు మార్కెట్‌కు తరలించి విక్రయించి తిరిగి అదే ఆటోలో ఇంటికి తిరిగి వస్తుండగా ఉదయం కన్నికలమ్మ గుడి వద్ద మామిడి కాయలు తోలుకువచ్చిన ట్రాక్టర్ ఢీకొంది. దీనితో దయాకర్‌రెడ్డి, దిలీప్‌లతో పాటు ఆటో డ్రైవర్ సురేంద్రకు తీవ్రగాయాలయ్యాయి. దీనితో క్షతగాత్రులను చిత్తూరు ప్రభుత్వ ఆస్పత్రి, అరగొండ అపోలో ఆస్పత్రిలకు తరలించి స్థానిక పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

## జర్నలిస్టు పిల్లలకు ప్రతిభా పురస్కారాలు



తిరుపతి హెల్త్, జూలై 6 ప్రభాతవార్త: ఉన్నత విద్యతోనే ఉజ్వల భవిష్యత్ పొందవచ్చునని ఎమ్మెల్సీ రష్ ఆస్పత్రి అధినేత డాక్టర్ సిపాయి సుబ్రమణ్యం అన్నారు. తిరుపతి ప్రెస్‌క్లబ్ ఆధ్వర్యంలో ఇటీవల జరిగిన టెన్త్, ఇంటర్ పబ్లిక్ పరీక్షల్లో ఉత్తమ ప్రతిభ చూపిన 27 మంది విద్యార్థినీ, విద్యార్థులకు ప్రతిభా అవార్డులతో పాటు మూడువేల రూపాయలు అందజేశారు. విద్యతోనే దేశాభివృద్ధి జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో తిరుపతి ప్రెస్‌క్లబ్ కమిటి నేతలు, సభ్యులు పాల్గొన్నారు.

## టి.పుత్తూరు వైభవంగా కోదండరాముని ధ్వజారోహణం



తవణంపల్లె, జూలై 6 ప్రభాతవార్త: మండలంలోని టి.పుత్తూరు గ్రామంలో వెలసిన శ్రీకోదండరాముల వారి దేవస్థానంలో స్వామివారి వార్షిక బ్రహ్మోత్సవాల్లో భాగంగా ఆదివారం ఆలయంలో ధ్వజారోహణ కార్యక్రమంను అత్యంత వైభవోపేతంగా నిర్వహించారు. ఆలయ ధర్మకర్త పి.సిద్దేశ్వరరెడ్డి ఆధ్వర్యంలో శనివారం సాయంత్రం జరిగిన అంకుర్పాణ కార్యక్రమంలో వార్షిక బ్రహోత్సవాలు ప్రారంభం కాగా ఆదివారం ఉదయం ధ్వజారోహణం, రాత్రి హంసవాహనసేవ కార్యక్రమంను నిర్వహించారు. అనంతరం బ్రహ్మోత్సవాలను విజయవంతంగా నిర్వహించేందుకు వీలుగా ముక్కోటి దేవతలను ఆహ్వానిస్తూ గరుక్మంతుని పటాన్ని ధ్వజస్థంభంపై ఎగువ వేశారు. ఈకార్యమానికి చిత్తూరుకు చెందిన ఆదినారాయణరెడ్డి, ఎఎన్.సుభాష్, ఎ.ధనూజ్‌కుమార్‌లు ఉభయదారులుగా వ్యవహరించారు.

**హంసవాహనంపై ఊరేగిన కోదండరాముడు:**

దేవస్థానంలో జరుగుతున్న స్వామివారి బ్రహ్మోత్సవాల్లో భాగంగా ఆదివారం రాత్రి సీతా లక్ష్మణ సమేతుడైన కోదండరాముడు హంసవాహనంపై ఊరేగుతూ భక్తులకు దర్శనమిచ్చారు. ఈకార్యక్రమానికి టి.పుత్తూరుకు చెందిన కెఎన్.అరుణాచలపిళ్లై, కె.కరుణకుమార్ అండ్ బ్రదర్స్ ఉభయదారులుగా వ్యవహరించారు. ఈకార్యక్రమంలో ఆలయ ధర మకర్త సిద్దేశ్వరరెడ్డి, ఉత్సవ ఉబయదారులు, పరిసర గ్రామస్థులు పాల్గొన్నారు.

## సర్పంచ్ సుభాషిణికి నివాళులర్పించిన ఎమ్మెల్యే నాని



తిరుపతిరూరల్, జూలై 6 ప్రభాతవార్త: తిరుపతిరూరల్ చెర్లోపల్లి గ్రామ సర్పంచ్ బొల్లినేని సుభాషిణి ఇటీవల ఆకస్మిక మృతి చెందిన విషయం తెల్సిందే. చెర్లోపల్లిలో ఆదివారం జరిగిన సుభాషిణి కర్మక్రియలకు ఎమ్మెల్యే హాజరై, ఆమె చిత్రపటానికి పుష్పాంజలి ఘటించారు. ఈ కార్యక్రమంలో తుడ చైర్మెన్ డాలర్ దివాకర్‌రెడ్డి, తిరుపతి రూరల్ టిడిపి అధ్యక్షుడు ఎ.ఈశ్వరరెడ్డి, రేషన్ డీలర్స్ తిరుపతిరూరల్ అధ్యక్షుడు గుత్తా కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## మాకు న్యాయం చేయండి... అలిపిరి నడక దారి లైసెన్స్‌దారులు



రేణిగుంట జూలై 6 ప్రభాతవార్త :అలిపిరి నడకదారి టిటిడి లైసెన్స్ దారులు తమకు న్యాయం చేయాలని టిడిపి యువనేత ఆర్ఆర్ యాదవ్ ఆధ్వర్యంలో ఆదివారం రేణిగుంట విమానాశ్రయంలో రాష్ట్ర ఐటీశాఖ మంత్రి లోకేష్‌కు వినతి పత్రం సమర్పించారు. తిరుపతి మాడవీధుల్లో మాస్టర్ ప్లాన్ లో భాగంగా అంగళ్ళు కోల్పోయామని, అప్పట్లో మాకు అలిపిరి తిరుపతి నడక మార్గంలో అంగళ్లు కేటాయించారని వినతిపత్రంలో పేర్కొన్నారు. అయితే గత ప్రభుత్వంలో అప్పటి మంత్రి పలువురికి అక్కడ అంగళ్లు కేటాయించినట్లు తెలిపారు. అన్య మతస్థులకు కూడా అక్కడ అంగళ్లు కేటాయించారన్నారు. నడక దారిలో తరచూ గొడవలు జరుగుతు న్నాయని, గత ప్రభుత్వం ఇచ్చిన అంగళ్లను పరిశీలించి న్యాయం చేసి తిరుమల పవిత్రతను కాపాడాలని కోరారు. మంత్రి వీరి అభ్యర్థనకు సానుకూలంగా స్పందించినట్లు తెలిపారు.

## సమాజాభివృద్ధికి బాబూ జగ్జీవన్‌రామ్ కృషి



తిరుపతిరూరల్, జూలై 6 ప్రభాతవార్త: సమాజాభివృద్దికి బాబూ జగ్జీవన్‌రామ్ విశేష కృషి చేసారని ఎపి ఎస్పీడిసిఎల్ చైర్మెన్, మేనేజింగ్ డైరెక్టర్ కె.సంతోషరావు పేర్కొన్నారు. డిస్కమ్ కార్పొరేట్ కార్యాలయం (విద్యుత్ నిలయం)లో ఆదివారం బాబూ జగ్జీవన్‌రామ్ వర్ధంతి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సిఎండి సంతోషరావు మాట్లాడుతూ జగ్జీవన్‌రామ్ సుదీర్ఘకాలం పాటు దేశ వ్యవహారాలలో ప్రధాన పాత్ర పోషించారన్నారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్స్ కె.గురవయ్య, పి.ఆయూబ్ ఖాన్, జనరల్ మేనేజర్ వె.వెంకటరాజు, జివిఎస్ఆర్ మూర్తి, టి.మదుసూధన్, పిఎం జైకేష్ యాదవ్, జి.అంజనప్ప, వెంకటసుబ్బయ్య, ప్రసాద్, ఎన్‌కె.నరసింహన్ తదితరులు పాల్గొన్నారు.

## గోవిందరాజునికి జ్యేష్టాభిషేకాలు ఆరంభం

తిరుపతి, జూలై 6 ప్రభాతవార్త: టిటిడి ఆధ్వర్యంలోని తిరుపతి గోవిందరాజ స్వామి ఆలయంలో జ్యేష్టాభిషేకాలు వేడుకగా ప్రారంభమయ్యాయి. స్వామివారికి ఆషాఢమాసంలో మూడురోజులు జరిగే ఉత్సవాల్లో తొలిరోజు ఆదివారం మధ్యాహ్నం శ్రీదేవిభూదేవిసమేత గోవిందరాజస్వామి ఉత్సవర్లను కల్యాణ మండపంలోకి వేంచేపుచేశారు. అక్కడ వేదపండితులు శ్రీసూక్తం, భూసూక్తం, పురుషసూక్తం, నీలాసూక్తం, నారాయణసూక్తాలను పఠిస్తుండగా కవచావచనం చేశారు. ఈ కార్యక్రమంలో పెద్దజీయర్ స్వామి, చిన్నజీయర్‌స్వామి, ఆలయ డిప్యూటీ ఈఓ వీఆర్ శాంతి, ఏఈఓ మునికృష్ణారెడ్డి, ఆలయఅర్చకులు, సిబ్బంది పాల్గొన్నారు.